RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 సంచిక : 59 మంగళవారం 16. 6. 2026 ఎడిటర్: జేరిపోతుల సంపత్ వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## 'తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత స్థాయికి ఎదగాలి'



- హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్
- వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం
- ఖైరతాబాద్‌లోని రాజ్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహారం -- పాలు పథకం ప్రారంభం
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 29 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం, పాలు పథకం అమలు
- విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పడడం

## కాంగ్రెస్ తీరు ఇప్పటికీ మారలేదు



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్.
- జాతీయ సమగ్రత జనసేన సిద్ధాంతం
- జనసేన పార్టీ ఎప్పుడు తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేక కాదు
- జనసేన పార్టీకి ఎల్లప్పుడూ సొంత ప్రయోజనాల కంటే దేశ సమగ్రత, శ్రేయస్సే అత్యంత ముఖ్యం
- దేశ స్ఫూర్తిని, జాతీయ సమైక్యతను కాపాడుకోవడం అనేది ఒక్కరోజుతో ముగిసే పనికాదు

## నువ్వు బీజేపీ ఆడించే తోలుబొమ్మవి



- పవన్ కల్యాణ్? వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ కౌంటర్
- పవన్ కల్యాణ్ పదే పదే కించపరిచే మాటలు మాట్లాడుతున్నారు
- తెలంగాణ కలను కాంగ్రెస్ సాకారం చేసింది
- తెలంగాణ ఏర్పాటును మోడీ, బీజేపీ నేతలు కించపరుస్తున్నారు.
- ఎంతో మంది అమరులైతే, సోనియమ్మ తెలంగాణ ఇచ్చింది
- ఏపీ డిప్యూటీ సీఎంగా ఏపీలో మీరు చెయ్యాల్సింది ఉంది.
- రాజకీయాల్లో ఇంకా నువ్వు నేర్చుకోవాల్సింది చాలా ఉంది
- అధికారం ఉందని తెలంగాణ గురించి ఎలా పడితే అలా మాట్లాడితే సరికాదు
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరిక
- కాంగ్రెస్ గురించి శ్రద్ధగా చరిత్రలు చదువుకుంటే మంచిది



## గ్యారెంటీలు నెరవేరిస్తే రాజీనామాకు రెడీ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 'వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4వేల పింఛన్,
- అత్తకు 4వేలు, కోడలికి రూ.2,500 ఎక్కడ
- 40లక్షల మంది యువతకు రూ.4వేల చొప్పున ఇవ్వాలి
- 30నెలల్లో హైదరాబాద్‌లో ఒక్క ఇటుక కూడా పేర్చలేదు
- ద్రోహం చేసిన దానంకు బుద్ధి చెప్పాలి
- బట్లర్ ఇంగ్లీష్ సీఎంకు హిట్లర్ ఆదర్శమా?

## సీఈసీపై కాంగ్రెస్ ఆరోపణలు సరికాదు



- తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- సీఈసీలకు గతంలో కాంగ్రెస్ పార్టీ పద్మ పురస్కారాలు, రాజ్యసభ పదవులు ఇచ్చింది
- ఎస్ఐఆర్‌లో ప్రతిపార్టీ బీఎల్ఏ-2ను నియమించుకుంటుంది.
- ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో 12సార్లు జరిగిందన్నారు.

# మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంది ఆ ముగ్గురే

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



- మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయి
- మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగింది
- కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదు
- సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చాం
- ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పింది
- 'రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది.
- ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం.
- ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం

హైదరాబాద్ తెలంగాణ వాణి)



## తెలంగాణలో తెరుచుకున్న పాఠశాలలు

- కొత్త పుస్తకాలు.. ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి
- సారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా అల్పాహారం
- తొలి రోజే పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ

## వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి

- నగరంలో ప్రభుత్వ భూములు కాజేసే కుట్ర కేసులో అరెస్టయిన వైకాపా మాజీ ఎమ్మెల్యే
- మూడు రోజుల పోలీసు కస్టడీకి రంగారెడ్డి జిల్లా కోర్టు అనుమతి



## 18 నుంచి తెలంగాణలో భారీ వర్షాలు

- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణశాఖ వెల్లండి
- కదలని నైరుతి రుతుపవనాలు

## ఇక అంగన్‌వాడీలకు శిక్షణ..



- కీలక ఒప్పందం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పందం
- బాల్య వివాహం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, అది బాలికల భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య
- బాలికల విద్య, ఆరోగ్యం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇ

## వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు అన్యాయం

- వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం
- తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపాటు
- మంచిర్యాల జిల్లా మందమర్రిలోని కాసిపేట గనిపై 'బొగ్గుబాయి ' బాట కార్యక్రమం
- టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తాం

## ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ భేటీ!

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి మండలి సమావేశం
- మెట్రో టేకోవర్‌పై సందిగ్ధత ఏర్పడడంతో నెక్స్ట్ ఏం చేయాలన్న అంశంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రభుత్వం మంత్రివర్గంలో చర్చ
- వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులతో పాటు పలు కీలక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది
- త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగాల్సి ఉన్నందునా ఈ అంశంపై కూడా మంత్రి వర్గంలో చర్చకు వచ్చే అవకాశం
- అధికారులు ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు

## అమెరికా ఇరాన్ శాంతి ఒప్పందం



- ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఆ దేశంపై తమ నావికా దిగ్బంధనం ముగుస్తుందని వెల్లడి
- ఇక ఎలాంటి సుంకాలు లేకుండా హర్మూజ్ జలసంధి తెరుచుకుంటుంది
- "ప్రపంచంలోని నౌకలు.. మీ ఇంజిన్లను స్టార్ట్ చేయండి.
- తన ట్రూత్ సోషల్ మీడియాలో వెల్లడి
- మరోవైపు ఇరాన్ ఈ ఒప్పందంపై ఇంకా స్పందించలేదు.
- మరోవైపు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఈ డీల్ పై ధృవీకరణ

## అమెరికా-ఇరాన్ డీల్.. స్వాగతించిన మోదీ



- ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ అంగీకారం
- "పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం
- పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా
- భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూన్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రూ.60 లక్షల అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



**నిర్మల్ - లోకేశ్వరం: జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో రూ.60 లక్షలకు పైగా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణ పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మండల ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజూర సర్పంచ్ ముత్తగౌడ్,మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి,కనకాపూర్ మాజీ సర్పంచ్ నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుక



**బోథ్,జూన్ 15(తెలంగాణా వాణి ప్రతినిధి):**
తెలంగాణా ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క జన్మదినం పురస్కరించుకుని బోథ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం కోసం భట్టి విక్రమార్క చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,జిల్లా స్పోక్స్ పర్సన్ చంటి,సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ దాస్,ఉప సర్పంచ్లు తలంపుల రమేష్,విజయ రాజారెడ్డి,అరుణ్ రెడ్డి,ఆత్మ డైరెక్టర్లు అబూద్,గడ్డల నారాయణ,రహీముద్దీన్,కాంగ్రెస్ నాయకులు సురేందర్,ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి,ఉమేష్ జాదవ్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నక్కలవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ చొరవతో రోడ్డు సమస్య పూర్తి



**బోథ్,జూన్ 15(తెలంగాణా వాణి ప్రతినిధి):**
బోథ్ మండలశీ నక్కలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్,కొత్తపల్లి,రేండ్లపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలుగా మారడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రజల కోరిక మేరకు వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కాకుండా రోడ్డుపై మొరం వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నక్కలవాడ సర్పంచ్ అడప నవీన్ కుమార్,ఉపసర్పంచ్ లక్ష్మీబాయి నాగోవరావు,వార్డ్ మెంబర్ కోసేరావు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజులదోపిడీని అరికట్టాలి

**ఏబీవీపీ డిమాండ్.**

**హుస్నాబాద్, జూన్ 15(తెలంగాణ వాణి ఆర్ సి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శిశుమందిర్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడంలేదన్నారు.ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య భారంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన




సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రోత్సాహం లభిస్తోందనే భావన ప్రజల్లో ఏర్పడు తోందని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తగ్గించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో కొద్ది పాఠశాలలకే పరిమితం చేసే ప్రయత్నాల ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు అభ్యంతరం లేదని, అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి రెండు లేదా మూడు మండలాలకు ఒకే పాఠశాలను ఏర్పాటు చేయడం వల్ల పేద, గ్రామీణ విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిగ్రామంలోప్రభుత్వ పాఠశాల కొనసాగించడం విద్యార్థుల హక్కు అని, ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విలీన ప్రక్రియపై పునరాలోచన చేసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈసమావేశం లో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, శరత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన మండల విద్యాధికారి



**ఇబ్రహీంపట్నం జూన్ 15 (తెలంగాణ వాణి విలేకరి)**
నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి బండారి మధు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం అయినవి కావున ఇప్పటికే అన్ని పాఠశాలలో పరిసరాలు తరగతి గదులు శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా మధ్యాహ్న భోజనం గురించి మాట్లాడుతూ బియ్యం పురుగు పట్టినవి ఉన్నట్లయితే వాటిని పక్కన పెట్టి మంచి బియ్యం తో వంట చేయాలని అదేవిధంగా వంట పాత్రలు పరిశుభ్రం చేసిన తర్వాతే వాడుకోవాలని సూచించడం జరిగింది. వంట చేసే కార్మికులు తలకు ఆప్రాన్,చేతులకు గ్లౌస్ మాస్కు ధరించాలని తెలిపారు.పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు అన్ని పాఠశాలకు చేరినవి కావున విద్యార్థులకు పాఠశాలల పునః ప్రారంభం నుండే అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా విద్యాధికారి ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ గత సంవత్సరం కన్నా 20 శాతం పెరగాలని సూచించారు పాఠశాలలో కూల్చి వేసే స్థితిలో ఏవైనా తరగతి గదులు ఉంటే దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు.అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల వివరాలను అదే విధంగా ఉపాధ్యాయుల విద్యార్థుల వివరాలు కూడా అప్డేట్ చేయగలరని సూచించారు.టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ వివరాలను పోర్టల్ లో ఎంటర్ చేయగలరని సూచించారు. మధ్యాహ్న భోజనం ను మెనూ ప్రకారం వండాలని అన్నారు.పురోగతి సాధించే విధంగా చూడగలరని తెలిపారు .ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల కు అనుమతి ఉన్నందున విద్యార్థులను చేర్చుకోగలరని సూచించారు.ఈ సమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు రవీందర్, రాజేందర్,శివరాం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ పాల్గొన్నారు.

## మట్టిరోడ్లతో రాఘవేంద్ర కాలనీ 60 ఫీట్ రోడ్డు

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 15(తెలంగాణ వాణి విలేకరి)**
కొండాపూర్ ఒకటి ఐటీ సంస్థలుభారీ నివాస సముదాయాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్న ఈ ప్రాంతంలోని కొన్ని కాలినిలో ఇంకా మౌలిక సదుపాయాలు కోసంఎదురుచూడాల్సి వస్తుంది కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేట్ అభ్యర్థి ఆగ్రహం వ్యక్తం చేశారు కొండాపూర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో రోడ్లు పూర్తిగా మట్టి మయంగా ఉండటంతో స్థానిక ప్రజల త్రివేమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సోమవారం ప్రజావాణిలో కమిషనర్ కు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పూర్తిగా సిసి రోడ్లు వేస్తారని హామీ ఇచ్చినారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ కొండాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ కార్పొరేట్ అభ్యర్థి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

**- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, జూన్ 15 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
అమీన్పూర్, పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెండు సర్కిళ్ల పరిధిలోని తొమ్మిది డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నూతన కాలనీల్లో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. చెత్త తొలగింపు చర్యలను



ముమ్మరం చేయడంతో పాటు కాలువలను శుభ్రంగా ఉంచి, దోమల నివారణ చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బొల్లారం స్టేడియం, పాటి వివేకానంద స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

## తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ మంజూరు చేయాలి

**మెట్టు శ్రీధర్ డిమాండ్**

**పటాన్ చెరు, జూన్ 14 (తెలంగాణ వాణి రిపోర్టర్)**
: ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ దివ్యాంగుల సంఘం (ఏవీణా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో 80 శాతం పైగా వైకల్యం కలిగి పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో నెలకు దాదాపు రూ.15,000 పెన్షన్ అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. దేశంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తెలంగాణను పేర్కొంటున్న నేపథ్యంలో, మన రాష్ట్రంలో కూడా అదే తరహాలో మంచానికే పరిమితమైన తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి తీవ్ర వైకల్యం కలిగిన వారు కేవలం 4 నుండి 5 వేల మంది మాత్రమే ఉంటారని, వీరందరికీ రూ.15,000 చొప్పున పెన్షన్ అందించినా ప్రభుత్వానికి నెలకు సుమారు రూ.7.5 కోట్ల లోపే వ్యయం అవుతుందని, ఇది రాష్ట్ర బడ్జెట్తో పోలిస్తే చాలా స్వల్పమైన మొత్తమని ఆయన లెక్కలతో సహా వివరించారు.

అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న ప్రజాప్రతినిధులు, మంత్రులకు తమ వ్యక్తిగత అవసరాల కోసం పలువురు సహాయకులు (కేర్ టేకర్లు) అందుబాటులో ఉన్నప్పుడు, పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగుడికి ఒక కేర్ టేకర్ అవసరం



ఎంతైనా ఉంటుందని, వారి సంరక్షణ, పోషణ కోసం ఈ పెన్షన్ ఎంతో అవసరమని మెట్టు శ్రీధర్ స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో గత రెండు, మూడు సంవత్సరాల క్రితమే మరణించిన వ్యక్తుల పేర్లపై లేదా ఇతర అనర్హుల ఖాతాల్లో ఇంకా పెన్షన్ డబ్బులు జమ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం, అధికారులు పారదర్శకంగా వ్యవహరించి తక్షణమే అనర్హుల పెన్షన్ల ను తొలగించి, నిజమైన అర్హులైన తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగుల కు నెలకు రూ.15,000 పెన్షన్ మంజూరు చేసి మానవతా కోణంలో ఆదుకోవాలని తెలంగాణ యువజన సంఘాల సమితి తరఫున మెట్టు శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎండిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, యువ చైతన్య దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్, సామాజిక కార్యకర్త బాపూ వెంకన్న, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, సాయి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




## నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ జూన్ :15 (తెలంగాణ వాణి )**
ఉట్నూర్ : యువతలోని ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ టాలెంట్ హంట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కొమరం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఉట్నూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. రాజకీయాలు, ప్రజా సమస్యలపై అవగాహన, పరిశోధనా దృక్పథం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగిన యువతకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన యువత ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నేషనల్ టాలెంట్ హంట్‌లో స్పోక్స్‌పర్సన్, రీసెర్చర్, పబ్లిసిటీ కోఆర్డినేటర్ వంటి విభాగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నేషనల్ టాలెంట్ హంట్ కోఆర్డినేటర్ భూపెల్లి శ్రీధర్ పాల్గొని కార్యక్రమం వివరాలను వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు పోస్టర్‌లోని ~= కోడ్‌ను స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఘనస్వాగతం పలికిన ఉపాధ్యాయులు.



**హుస్నాబాద్, జూన్ 15 (తెలంగాణ వాణి ఆర్ సి)**
2026-27 విద్యా సంవత్సర ప్రారంభాన్నిపురస్కరించుకుని హుస్నాబాద్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలతో, చప్పట్లతోఆహ్వానంతెలుపుతూ ఆత్మీయ స్వాగత కార్యక్రమాన్నినిర్వహించారు. పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద రంగురంగుల ముగ్గులు, అలంకరణలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రతి విద్యార్థి అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలని కోరారు.కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించిన విద్యార్థులు, ఉపాధ్యాయు లతో కలిసి ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటరమణా రెడ్డి, సువర్ణలీల, రాజేందర్, మార్కండేయ, శ్రీధర్, రమేష్, రాజమౌళి, సుబాష్, వెంకటమల్లు, రజిత, నర్సింహులు, పీడీ శ్రీనివాస్, సీఆర్పీలు జ్యోత్స్న, స్వప్న, బాస్కర్, రజిత పాల్గొన్నారు.

## న్యాయం చేయండి మహాప్రభో : వృద్ధ దంపతుల నిరసన

కొణిజర్ల : ఆక్రమణదారుడి నుంచి తమ భూమిని కాపాడాలని తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు ఇరువురు వృద్ధ దంపతులు. రెవెన్యూ రికార్డు పరంగా తమకు చట్టబద్ధమైన హక్కు ఉన్న భూమిని అజయ్ కుమార్ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నాడని బాధితులు కన్నీటి పర్యంతమౌతున్నారు. తన బంధువు జిల్లా స్థాయిలో ఉన్నత పదవిలో ఉన్నాడని మీ అంతు చూస్తా అంటూ బెదిరిస్తున్నారని సదరు వ్యక్తి నుంచి తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం వృద్ధ దంపతులు ఇరువురు తమ బిడ్డలు అల్లుళ్ళతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో మేకలగుంట గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 454/ఇ/1/1లో 2.04 ఎకరాలు మీర్జా అమీర్ బీకి తన తల్లి నుంచి వారసత్వంగా సంక్రమించింది.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

### రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్)-రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర, కిషన్ నాయక్

**దేవరకొండ జూన్ 15( తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే "ఫీజుల నియంత్రణ చట్టం" తీసుకురావాలని ఆర్టిఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ... ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు.విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి,కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా,విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,టై,బెల్ట్,మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు. బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు. కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు,యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను,నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి. సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి,తనిఖీలు చేపట్టాలని సూచించారు.

## చెరుకుపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నూతన విద్యాసంవత్సరం ప్రారంభం

### ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

### ప్రధానోపాధ్యాయులు గొప్య నాయక్

**డిండి జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్.పి.హెచ్.ఎస్ ) చెరుకుపల్లిలో సోమవారం నూతన విద్యాసంవత్సరం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. మొదటి రోజే విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ హెడ్మాస్టర్ ఇస్లావత్ గోప్య నాయక్, స్థానిక సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, మరియు పంచాయతీ కార్యదర్శి చిరంజీవి విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మీసాల రామచంద్రయ్య మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ గోప్య నాయక్ మాట్లాడుతూ.. .విద్యార్థులంతా మొదటి రోజు నుంచే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను, నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ భూక్య నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పుస్తకాలను అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వ్యక్తమైంది.

## కోవిడ్-19 ముందస్తు అంచనా నమూనాలపై పరిశోధనకు పీహెచ్.డీ

**పటాన్ చెరు, జూన్ 15, (తెలంగాణ వాణి రిపోర్టర్,):**



హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కోవిడ్-19 వ్యాప్తి గతిశీలత అంచనా: వివిధ దేశాలలో కేసుల సరళి, మరణాల కోసం హైబ్రిడ్ గణాంక-యంత్ర అభ్యాసన విధానాల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జున రెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రొఫెసర్ రాధిక మామిడి ఈ సిద్ధాంత వ్యాసాన్ని మూల్యాంకనం చేసి, మౌఖిక పరీక్ష (వైవా వోస్)కు బాహ్య పరీక్షకురాలిగా వ్యవహరించినట్టు తెలిపారు. ఈ డాక్టరల్ పరిశోధన, పలు దేశాలలో కోవిడ్-19 కేసుల ధోరణులు, మరణాల అంచనాను మెరుగుపరచడానికి, గణాంక సాంకేతికతల ను డీప్ లెర్నింగ్ పద్ధతులతో అనుసంధానించి అధునాతన ముందస్తు అంచనా నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వివరించారు.ఈ అధ్యయనంలో, టగుచి పద్ధతిని ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన ఏరిమ వార్, గాసియన్ ప్రాసెస్ విధానాలను లాంగ్ షార్ట్-టర్మ్ మెమరీ (ఎల్ ఎస్ టీ ఎం) నెట్ వర్కులతో కలిపి వినూత్న హైబ్రిడ్ నమూనాలను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్ నుంచి సేకరించిన కోవిడ్-19 మరణాల డేటాను ఉపయోగించి చేసిన తులనాత్మక విశ్లేషణలో, టెంపోరల్ కన్వల్యూషనల్ నెట్ వర్క్ (టీ సీ ఎన్) మోడల్ అత్యధిక అంచనా కచ్చితత్వాన్ని సాధించిందని, సాంప్రదాయ గణాంక నమూనాల కంటే నిలకడగా మెరుగైన పనితీరును కనబరిచిందని వెల్లడైందని పేర్కొన్నారు. ఈ పరిశోధన అంటు వ్యాధుల అంచనా కోసం ఒక పటిష్టమైన, సాధారణీకరించదగిన చట్రాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రజారోగ్యం, పర్యావరణ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో దీనికి వినియోగించే అవకాశం ఉందన్నారు. ఎందుకంటే, ఈ రంగాలలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కచ్చితమైన అంచనాలు చాలా అవసరమని తెలిపారు. డాక్టర్ ఉప్పలయ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాల లు తనిఖీ చేసిన డిఈఓ రోహిణీ




**పటాన్ చెరు, జూన్ 15, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారిణి రోహిణి సోమ వారం నాడు పాఠశాల ల పునః ప్రారంభం సందర్భంగా పటాన్ చెరు మండలం లోని పలు పాఠశాల లను ఉదయం ప్రార్థన సమయంలో ఆకస్మిక తనిఖీ లు చేశారు. ముత్తంగి ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాల ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే చిట్కుల్ వీకర్స్ కాలని స్కూల్ ను కూడా తనిఖీ చేశారు. టీచర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ రోజు నుండి విద్యార్థుల కు ఆరంభం అయిన బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు తీరు ను కూడా పరిశీలించారు. ఆమె వెంట మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, సంబంధిత హెడ్ మాస్టర్ లు శారద, సైదమ్మ ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆరు నెలలు గడుస్తున్నా వెలుగులోకి రాని కిబాల డాక్యుమెంట్

- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఎమ్మెల్యే బాధ్యత
- ఎమ్మెల్యే కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి





**జగిత్యాల: జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఎమ్మెల్యే బాధ్యత అని, ఎమ్మెల్యే కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించాలని మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్, జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ దేశాయ్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.1994 లో మాస్టర్ ప్లాన్ 60 ఫీట్లకు అనుమతి వచ్చిందన్నారు.తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అందరిని ఒప్పించి యావర్ రోడ్డు గతంలో 40 ఫీట్లు నుండి 60 ఫీట్లు విస్తరించినట్లు వెల్లడించారు. యావర్ రోడ్డు 100 ఫీట్లకు విస్తరించాలని తీర్మానం చేసి, ప్రభుత్వానికి. నివేదించారన్నారు.100 ఫీట్ల రోడ్డు విస్తరణ ప్రచారానికే పరిమితం అయిందన్నారు. అటు తరువాత ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో 24 జూన్ లో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి నివేదించగా, కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారని, విస్తరణకు 100 కోట్లు అవసరం అవుతాయని డిసెంబర్ 24 న కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. యావర్ రోడ్డు విస్తరణ పై డిసెంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎం తో కలిసి పని చేస్తునట్లు అంటున్నారని, కాంగ్రెస్ పార్టీ లో చేరారా లేదా అని తెలియదన్నారు.యావర్ రోడ్డు విస్తరణ నివేదిక ఇచ్చి 18 నెలలు అవుతుందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ రెండేళ్లుగా సీఎం తో కలిసి పని చేస్తున్నారని, అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే సీఎం తో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ను కలిసి యావర్ రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ దాగుడు మూతలు ఏమిటని,ఈ నాటకాలు ఏమిటి.. ఎవరిని మభ్య పెట్టదల్చుకున్నారన్నారు. ఎమ్మెల్యే తీరుకు ప్రజలు ఆశ్చర్య పోతున్నారని అన్నారు.యావర్ రోడ్డు పై అక్రమంగా నిర్మాణం చేపట్టిన భవనాలు తొలగించాలని కలెక్టర్ కు లేఖ రాసిన కనీసం అక్రమ నిర్మాణాలు తొలగించండని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసి ఆరు నెలలు గడుస్తుందన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించకుండా రోడ్డు మీద పొట్టపోసుకునే వారి మీద ప్రతాపం చూపిస్తున్నారన్నారు. గతంలో రోడ్డు పై అక్రమ నిర్మాణాలు తొలగించండని తాను చెబితే ఇల్లు కూల్చుమన్నామని తనపై దుష్ప్రచారం చేసారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద ఫైల్ సిద్దంగా ఉంది..చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించేందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపాలిటీకి చెందిన సర్వే నెంబర్ 138 లో 20 గంటలు పెట్రోల్, డీజీల్, కిరోసిన్ ఔట్లెట్ కోసం కేటాయిస్తే కేవలం 4 గంటలు మాత్రమే వినియోగిస్తూ, మిగతా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారన్నారు.అభివృద్ధి అంటే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కూడా భాగమే అని, అప్పటి మున్సిపల్ చైర్మన్ దేశాయి ప్రజా ఆస్తులు రక్షించడం ప్రజా ప్రతినిధుల బాధ్యత గా మున్సిపల్ తీర్మానం చేసి,స్వాధీనం చేసి ప్రయత్నం చేశారన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకోవాలి కోర్టు తీర్పు ఇచ్చిందని, నిరుపేదలు ఆక్రమించుకుంటే హైడ్రా ఉపయోగించి కుల్చుతున్నారన్నారు. ఇక్కడ పెట్టుబడిదారులు ప్రభుత్వ ఆస్తిని ఆక్రమించుకుంటే పట్టించుకోడం లేదన్నారు. ప్రభుత్వం మున్సిపల్ శాఖ ద్వారా తొలగించే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తే న్యాయ సలహా తీసుకుని తొలగిస్తామని అన్నారని తెలిపారు. యావర్ రోడ్డు విస్తరణ పై ఎమ్మెల్యేకు ఏం మేరకు చిత్తశుద్ధి ఉందో గమనించాలన్నారు. కిబాల ద్వారా ఆస్తి పొందిన అని చెబుతున్న ఇంత వరకు కిబాల ఒరిజినల్ డాక్యుమెంట్ వెలుగులోకి రాలేదన్నారు. జిల్లా కేంద్రంలో నడిబొడ్డున మున్సిపల్ కి చెందిన స్థలం ఇతర ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు.ఆరు మాసాలు గడుస్తున్న జిల్లా కలెక్టర్ ఎం చర్యలు తీసుకున్నారో తెలియడం లేదన్నారు. న్యాయ సలహా ఏం వచ్చింది.. పట్టణ ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం కలెక్టర్ బాధ్యత అని ప్రశ్నించారు. అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో న్యాయ సలహా కోసం కమిటీ వేశారని, అక్రమ నిర్మాణాలు తొలగిస్తారా అని, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ ఇదేవిధంగా కొనసాగించాలనుకుంటున్నారా,అక్రమ నిర్మాణాలు తొలగించడం ఎమ్మెల్యే బాధ్యత.. కాదా అని, ఎమ్మెల్యే వద్ద హై కోర్టు ఉత్తర్వులు లేకపోతే మేము పంపిస్తామని, ఈ అంశం జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉన్నదన్నారు. సీఎం ఎమ్మెల్యేను దత్తత తీసుకున్నట్లయితే ఎమ్మెల్యేకు సీఎం పవర్ ఆఫ్ పటార్నీ రాసిచ్చారా అని ప్రశ్నించారు. ఏ పని జరగాలన్న ఏ కాంట్రాక్ట్ జరగాలన్నా ఎమ్మెల్యే కనుసన్నల్లో జరగాలని అధికారం ఇచ్చారా అని అన్నారు. పొట్టపోసుకుంటున్న వారి పొట్టకొట్టుడు కాదన్నారు. హై కోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాత కూడా.. నిర్మాణాలకు అనుమతి ఇచ్చార అన్నారు. టైటిల్ వివాదాస్పదంగా ఉందని కోర్టు చెప్పిందని, టైటిల్ లేకుండా మున్సిపల్ అనుమతి ఇవ్వడం ఏమిటి అని అన్నారు. అనుమతి రెసిడెన్షియల్ కు ఇస్తే వాణిజ్య అవసరాలకు మార్పు చేశారన్నారు. ఇవన్నీ కలెక్టర్ దృష్టికి లిఖిత పూర్వకంగా తీసుకెళ్తే ఎంటువంటి చర్యలు లేవన్నారు.జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టారా లేదా బహిర్గతం చేయాలన్నారు.యావర్ రోడ్డు విస్తరణకు సీఎం తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే కు 100 కోట్ల నిధులు మంజూరు చేయించడం పెద్ద విషయం కాదన్నారు.అక్రమ నిర్మాణాల నెపంతో నిరుపేదల పొట్ట కొట్టకండన్నారు. పెట్రోల్ బంక్ కు కేటాయించిన భూమిలో కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారని, మిగిలిన భూమి ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 138 కు సంబంధించి న్యాయ సలహా బహిర్గతం చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యే సంజయ్ బాధ్యత అని,ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ పై కలెక్టర్ స్పందించాలని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఫెర్టిలైజర్ షాపుల దోపిడీపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సేవాలాల్ సేన

**టేకులపల్లి , జూన్ 15 (తెలంగాణ వాణి)**
జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో చట్టవిరుద్ధంగా సాగుతున్న బినామీ ఫెర్టిలైజర్ దందాలు,డైరెక్ట్ సేలింగ్ కంపెనీల పేరిట అమాయక గిరిజన నిరుద్యోగులను బలిపశువులుగా మారుస్తున్న మాఫియాపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ...కొన్ని నకిలీ కంపెనీలు ఏజెన్సీ ప్రాంతాలలో నేరుగా ప్రవేశించి డైరెక్ట్ సేలింగ్ పేరిట మండలాల వారీగా ఉన్న అమాయక గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించవచ్చని ఆశచూపుతూ వారిని బలిపశువులుగా మారుస్తున్నాయని మండిపడ్డారు.ఈ అక్రమ నెట్‌వర్క్‌ల వల్ల ఎందరో గిరిజన యువకులు అప్పులపాలై రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా గిరిజన చట్టాలను,ఐటీడీఏ నిబంధనలను పూర్తిగా అపహాస్యం చేస్తూ గిరిజనేతరులు స్థానిక గిరిజనుల పేర్లపై



బినామీ ఫెర్టిలైజర్ లైసెన్సులు మంజూరు చేయించుకుంటున్నారని ఆరోపించారు.అసలు యజమానులు ఎక్కడో విదేశాల్లో,ఇతర రాష్ట్రాల్లో విలాసవంతమైన జీవితాలు గడుపుతుంటే..ఇక్కడ వారి బినామీలు అమాయక రైతుల అజ్ఞానాన్ని పెట్టుబడిగా మార్చుకుని తప్పుడు ఖాతాలతో లక్షల రూపాయలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు.ఈ షాపుల్లో కనీసం ఏ పురుగుమందు దేనికి వాడాలో,ఏ విత్తనం ఎప్పుడు వేయాలో తెలియని చదువురాని వ్యక్తులను తక్కువ జీతానికి సిబ్బందిగా ఉంచి కాలం చెల్లిన మందులు,నకిలీ పత్తి గింజలు,వరి వంగడాలు,మిర్చి గింజలను రైతులకు అంటగడుతూ వారి పొట్టగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతాలలో తిరుగుతున్న డైరెక్ట్ సేలింగ్ కంపెనీల లైసెన్సులను,వారి వెనుక ఉన్న సూత్రధారులను విచారించి నిరుద్యోగులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.నామమాత్రంగా కాకుండా,ప్రతిరోజూ మండలాల వారీగా వ్యవసాయ అధికారులు,టాస్క్ ఫోర్స్ బృందాలు ఫెర్టిలైజర్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించాలి.లైసెన్స్ ఉన్న అసలు యజమాని దుకాణంలో లేకపోయినా,గిరిజనుల పేరుతో గిరిజనేతరులు దందా సాగిస్తున్నా..సదరు షాపులను సీజ్ చేసి వారిపై నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.రైతు కొనే ప్రతి ఎరువుల కట్టకు,పురుగుమందు బాటిల్‌కు కంప్యూటర్ (బిల్లు)మాత్రమే ఇచ్చేలా నిబంధనలు కఠినతరం చేయాలి.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్,నరేష్ నాయక్,పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, లాలూ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్--బీదర్ రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదానికి బాధ్యులపై కేసు నమోదు చేసి విచారణ జరపాలి

**మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం డిమాండ్**

**జహీరాబాద్/టౌన్: జూన్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జహీరాబాద్--బీదర్ రహదారి అధ్వాన్న పరిస్థితుల కారణంగా సోమవారం రోజు మరో అమాయక ప్రాణం రోడ్డు ప్రమాదంలో బలికావడం అత్యంత విషాదకరం. రహదారిలో భారీ గుంతలు ఏర్పడి,దెబ్బతిన్న రోడ్డు కారణంగా ప్రజలు నిత్యం ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం స్వయంగా జహీరాబాద్--బీదర్ రహదారిని పరిశీలించి, దాని దయనీయ పరిస్థితిని వీడియోలు మరియు ఫోటోల ద్వారా ప్రభుత్వ అధికారులకు,ప్రభుత్వానికి, ప్రజలకు తెలియజేశాను. సంబంధిత ఆర్‌డబి అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది,రహదారి మరమ్మతుల పనులను వెంటనే చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడంతో సోమవారం రోజు ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి నిండు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగింది.కాబట్టి మృతుడి కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి,ఈ ప్రమాదానికి కారణమైన అధికారుల నిర్లక్ష్యంపై కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నము, రహదారి మరమ్మతులను అత్యవసరంగా వెంటనే పూర్తి చేయాలి.ఇకపై ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



## ధృవ పత్రాలు తొందరగా అందించాలి



**పటాన్ చెరు, జూన్ 15, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
విద్యా సంస్థలు ప్రారంభం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన విద్యా సంబంధ ధృవ పత్రాలు తొందరగా అందించాలని బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు, బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం వినతి పత్రంలో వివరించారు. ఈ మేరకు ఆయన సోమ వారం నాడు రామచంద్ర పురం తహశీల్దార్ సరస్వతి కి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. కళాశాలలు, పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో కుల, ఆదాయ, నివాస, ధృవపత్రాలు త్వరితగతిన అందించాలని కోరారు. దీని వల్ల వారికి "స్కాలర్షిప్" ఇతర అవసరలకు సౌలభ్యంగా ఉంటుందని అన్నారు . ఈ విషయం దృష్టిలో పెట్టుకొని జాప్యం జరగకుండా త్వరితగతిన విద్యార్థిని విద్యార్థులకు ధృవపత్రాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ విషయం లో ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గం జనసేన సోషల్ మీడియా కోఆర్డినేటర్ అఖిల్, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్, తుకారం, సతీష్, విజయ్, ఆదర్శ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి

### 48 వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ - లక్ష్మణ్

**జగిత్యాల: జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఆరేళ్ళ లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ - లక్ష్మణ్ కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా జగిత్యాల ప్రాజెక్టులోని అర్బన్ మూడవ సెక్టార్ పరిధిలోగల 48 వ వార్డు గంజి రోడ్ అంగన్వాడి సెంటర్లో సోమవారం అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ కొండా అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంకు పంపించడం వలన ఆటపాటలతో విద్యతో పాటు పౌష్టికాహారం ఆరోగ్య పరీక్షలు అన్నీ కూడా అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను తప్పకుండా అంగన్వాడికి పంపించాలని సూచించారు. కొత్తగా నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి తల్లులు, పిల్లలు, కిషోర్ బాలికలతో పాటు అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్లు తిరుమల దేవి, షాహిన్ సుల్తానా రిజ్వాన బేగం, శ్రీదేవి, తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఇగ్నో నూతన ప్రవేశాల దరఖాస్తుకు చివరి తేదీ జులై 15

**అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ వై వెంకటేశ్వర్లు.**



**హనుమకొండ జూన్ 15 (తెలంగాణ వాణి టౌన్)**
జులై - 2026 సెషన్ ప్రవేశాలు వరంగల్ ఇగ్నో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లుఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) జులై -2026 సెషన్ కి సంభందించిన వివిధ మాస్టర్, బ్యాచిలర్ డిగ్రీ, పి.జి. డిప్లొమా,డిప్లొమా మరియు సర్టిఫికెట్ ప్రోగ్రాములకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో హైద్రాబాద్ రీజనల్ సెంటర్ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్.వై. వెంకటేశ్వర్లు, లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. అరుణా డి.హెచ్.రావు, ఇగ్నో స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ యస్.వి. రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇగ్నో టర్మ్ ఎండ్ పరీక్షల నిర్వహణ తీరును డాక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇగ్నో దేశంలో ఎం ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ లో అత్యుత్తమ ర్యాంకింగ్ తో అత్యుత్తమ ఓపెన్ యూనివర్సిటీ కేటగిరిలో మొదటి ర్యాంకులో నిలిచిందని, ఇగ్నోలోని పలు ప్రోగ్రాములతో పలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఇగ్నో హైద్రాబాద్ రీజనల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రాజు బోల్లా పేర్కొంటూ, వరంగల్ స్టడీ సెంటర్ లో డిమాండ్ ఉన్న సర్టిఫికెట్ ఇన్ పౌల్ట్రీ ఫార్మింగ్, పి.జీ. డిప్లొమా మరియు మాస్టర్స్ ఇన్ రూరల్ డెవలప్మెంట్, డిప్లొమా ఇన్ న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, పి.జీ. డిప్లొమా ఇన్ సర్టిఫికెట్ ఇన్ జియో ఇన్ఫర్మాటిక్స్, ఎంబిఏ, ఎంసీఏ లాంటి ఇతర ప్రోగ్రాంలు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు దరఖాస్తు కోసం డబ్లు డబ్లు డబ్లు. హై జి ఎన్ ఓ యు. ఎ సి .ఐ న్ ద్వారా ఆన్ లైన్ లో ప్రవేశాలు తీసుకోవాలని, ఏదైనా సందేహాలు ఉంటే ఇతర వివరాలకు 98493 81085 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## భద్రాచలం--వాజేడు రహదారి అభివృద్ధికి రూ.48 కోట్లు: ఎంపీ బలరాం నాయక్




**చర్ల, జూన్ 15 (తెలంగాణ వాణి)**
పోరిక బలరాం నాయక్ భద్రాచలం ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల సందర్భంగా ఫోన్ ద్వారా మాట్లాడిన ఆయన, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా భద్రాచలం--వాజేడు రహదారి అభివృద్ధి పనుల కోసం రూ.48 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ రహదారి అభివృద్ధి పూర్తయితే భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. అలాగే, భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసిన బలరాం నాయక్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తక్కువ వర్షపాతానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి



**టేకులపల్లి, జూన్ 15 (తెలంగాణ వాణి)**
పస్తుత వాతావరణ పరిస్థితులు,తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని ఇల్లందు వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) లాల్ చంద్ సూచించారు. సోమవారం టేకులపల్లి మండల పరిధిలోని కొత్త తండా(పి) గ్రామంలో ఆయన పర్యటించి,రైతులకు పంటల సాగుపై పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ లాల్ చంద్ మాట్లాడుతూ తక్కువ వర్షపాతం ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ నీరు అవసరమయ్యే మొక్కజొన్న పంటకు బదులుగా పెసర, కంది, నువ్వులు,కూరగాయలు మరియు పామ్ ఆయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని రైతులకు పిలుపునిచ్చారు.మండలంలో వరి సాగు చేసే రైతులు ప్రభుత్వం అధికారికంగా సూచించిన రకాలనే ఎంచుకోవాలని కోరారు. ముఖ్యంగా బీపీటీ-5204,హెచ్ఎంటీ,తెలంగాణ సోనా, కేఎన్ఎం-1638,డబ్ల్యూజీఎల్-44,జేజీఎల్-1798,డబ్ల్యూజీఎల్-962 రకాలను మాత్రమే సాగు చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ఆయన గ్రామంలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని వ్యాపారులను హెచ్చరించారు.రైతులందరూ వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టి లాభాలు గడించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## వైద్య రత్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఘన పదవీ విరమణ సన్మానం

**భద్రాచలం, జూన్ 15 (తెలంగాణ వాణి)**
భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట వైద్య సేవలు అందించి ప్రజల అభిమానాన్ని చూరగొన్న వైద్య రత్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఆదివారం రాఘవ నిలయం, భద్రాచలంలో ఘన పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ కోటిరెడ్డి సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశేష సేవలు, నిరాడంబర వ్యక్తిత్వం, రోగుల పట్ల చూపిన అంకితభావం ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రెడ్డి సంఘ నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం మరియు నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు గత 12 సంవత్సరాలుగా డాక్టర్ కోటిరెడ్డి నాణ్యమైన వైద్య సేవలు అందించారని తెలిపారు. గిరిజనులు, పేదలు, బడుగు బలహీన



వర్గాలకు అందుబాటులో ఉండి వేలాది మంది రోగులకు వైద్య సేవలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తిని సమాజానికి అందించిన ఆయన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ కోటిరెడ్డి దంపతులను గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆయన పదవీ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా కొనసాగాలని శ్రీ సీతారామచంద్ర స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఈసీ సభ్యుడు బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, జూన్ 15 (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కేక్ కట్ చేసి ఉపముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఆయన మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఆయన నాయకత్వం మరింత దోహదపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బండారు నాగేశ్వరరావు, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు గాడి విజయ్, జమిర్‌తో పాటు మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## తహసిల్దార్ కార్యాలయం ముట్టడించిన గిరిజన రైతులు

**హామీలు నెరవేర్చాలి ,లేకపోతే ఉద్యమిస్తాం భూక్యా వీరభద్రం**

**ఎన్కూర్: జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఏన్కూరు మండలంలో పోడు రైతుల సమస్యలు తీవ్ర రూపం దాల్చింది. పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. మూల పోచారం, రంగాపురం, నెమలిపురి, రామ్‌నగర్ తండా గ్రామాలకు చెందిన వందలాది మంది గిరిజన రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యాలయాన్ని ముట్టడి చేసి ఆందోళన చేపట్టారు. సమస్యపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పంట రుణాలు మాఫీ చేయాలి,గిరిజన రైతులకు న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి హాజరైన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో హక్కు





పత్రాల ఆధారంగా తీసుకున్న పంట రుణాలను ఇప్పటికీ మాఫీ చేయకుండా బ్యాంకు అధికారులు బలవంతంగా వసూళ్లు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గిరిజన రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రుణమాఫీ చేసి కొత్త పంట రుణాలు అందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావుకు సమర్పించారు. గిరిజన రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ ధర్నాలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ, సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, సిఐటి యు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, భూక్య లక్ష్మ, కలసాని సాయి తదితరులు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.

## చర్లలో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**చర్ల, జూన్ 15 (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన నాయకులు భట్టి విక్రమార్క ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు



కలగాలని కోరుకున్నారు. వేడుకల సందర్భంగా పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకలు చర్ల మండలంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## ప్రైవేట్ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లనే నియమించాలి

**ప్రతి పాఠశాలలో వ్యాయామ విద్యా అందించాలి**

**కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు రవి యాదవ్**

**వనపర్తి : జూన్ 15, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాల, కళాశాలల్లో (క్వాలిఫైడ్) నాణ్యమైన బోధనా సామర్థ్యం ఉన్న ఉపాధ్యాయులను, వ్యాయామ ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలని తెలంగాణ విద్యా పరిషత్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు రవి యాదవ్ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ వేతనాలతో నియమించుకుని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రచారం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి, అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించిన విద్యా సంస్థలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అలాంటి పాఠశాలలపై కఠిన




చర్యలు తీసుకునేలా అధికారులను కోరుతామని రవి యాదవ్ పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్యను అందించేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు.








## పూలతో విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్

**తెల్లాపూర్, జూన్ 15 (తెలంగాణ వాణి)**
స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో 2026--27 విద్యా సంవత్సరం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలు అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలను పంపిణీ చేశారు. కొత్త విద్యా సంవత్సరంలో క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడితో సందడిగా మారింది.

## ది బేక్ స్వీట్ హౌస్ను ప్రారంభించిన ఎమ్మెల్యే, వివేకానంద




**కుత్బుల్లాపూర్, జూన్ 15 (తెలంగాణ వాణి)**
గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలో బాబు మహేష్, అభినయ్, దుర్గాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ది బేక్ హౌస్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మూసాఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, తారా సింగ్, చిన్న చౌదరి, రాములు గౌడ్, దూలప్ప, నవీన్ దండుగుల, ప్రసాద్, శ్రవణ్, గౌస్, జునైద్, సయ్యద్ రంజాన్, భాస్కర్ ముదిరాజ్, రవికిరణ్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల తుడుందెబ్బ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

**తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు: వాసం ముసలయ్య**



**చర్ల, జూన్ 15 (తెలంగాణ వాణి)**
జూన్ 21న చర్ల మండలం సుబంపేట గ్రామపంచాయతీ ఎదురు గుట్టల వద్ద నిర్వహించనున్న ఆదివాసీ యువతతో తుడుందెబ్బ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వాసం ముసలయ్య పిలుపునిచ్చారు. సోమవారం చర్ల మండల కేంద్రంలోని తుడుందెబ్బ కార్యాలయంలో పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రతి గూడెం, ప్రతి ఇంటి నుంచి ఆదివాసీ యువత పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరుకావాలని కోరారు. పోడు భూముల సమస్యలపై అటవీ శాఖ అధికారుల తీరును ప్రశ్నించేందుకు యువతకు చట్టాలపై అవగాహన అవసరమని పేర్కొన్నారు. అలాగే రెవెన్యూ అధికారుల వ్యవహార శైలిని ప్రశ్నించాలంటే రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 1959, 1970 భూ బదలాయింపు నియంత్రణ చట్టాలు, 1996 పేసా చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువత హక్కుల సాధన కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దోర, శ్యామల తరుణ్, కలం శ్రీనివాస్, పూనెం రవికిరణ్, కోరం బిక్షపతి, ఇర్ప అరుణ్ కుమార్, సోయం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పండ్లు, బిస్కెట్లు అందజేత



**చౌటుప్పల్ ల్ జూన్ 15 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలోని సోమవారం అంగన్వాడి కేంద్రం పిల్లలకు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ మల్లారెడ్డి దంపతులు తమ మనవరాలి మూడవ సంవత్సరం జ్ఞాపకార్థం పండ్లు, బిస్కెట్, 50 పలకలను అందజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ చంద్రకళ మల్లారెడ్డి దంపతులను మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంగన్వాడి టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరండి.

**ఉమేష్ కుమార్ శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్.**



**హుస్నాబాద్ జూన్ 15 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ సందర్శించి నూతన కెమిస్ట్రీ, ఫిజిక్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి టీజీ ఈసెట్, 19 నుంచి టీజీ ఈఏపీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రాలు కళాశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎస్ఈ, సీఎస్ఈ-ఏఐ, ఈసీఈ, ఐటీ కోర్సుల్లో మొత్తం 240 సీట్లు అందుబాటు లో ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల్లో అధిక ఖర్చులు పెట్టకుండా స్థానిక విద్యార్థులు హుస్నాబాద్ కళాశాలలో చేరాలని సూచించారు. గేట్ పరీక్షకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, ప్లేస్‌మెంట్ మార్గదర్శకత్వం, డిజిటల్ తరగతులు, ఏసీ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మాపూర్‌లో రూ.27 కోట్లతో నూతన కళాశాల భవనం, రూ.15 కోట్లతో బాలుర-బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులు మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలోప్రారంభంకానున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలోశాతవాహనయూనివర్సిటీ రిజిస్ట్రార్ సతీష్,కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు రాయల్ యూత్ ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్ ,జూన్ 15 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని రత్ననగర్ కు చెందిన షేక్ బి.జాని పక్షవాతానికి గురయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న విషయంను బంగారిగడ్డ రాయల్ యూత్ సభ్యులు తెలుసుకోని సోమవారం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా రాయల్ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ యునూస్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పేదలకు సహాయసహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్,సయ్యద్ సమీరుద్దీన్,కోశాధికారి సయ్యద్ అలీ ముద్దీన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫర్ధీన్, మహమ్మద్ ఇస్మాయిల్ , సయ్యద్ అమీరుద్దీన్, మహ్మద్ జానీ, మహ్మద్ సమాద్, మహ్మద్ అర్షద్, మహ్మద్ అజ్మతుల్లా, మహ్మద్ ఆదిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రైవేటుకు దీటైన విద్య: ఎంఈఓ హేమలత



**జమ్మికుంట:జూన్ 15 (తెలంగాణ వాణి విలేకరి)**
ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్య మైన విద్యాబోధన జరుగుతోందని,తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత పిలుపునిచ్చారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాల లో సోమవారం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణ ను మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించి, మొదటి రోజు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయు లు పూల బొకేలు అందజేస్తూ ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ, కోరపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని కొనియాడారు. పాఠశాల సమయం అనంతరం కూడా ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు స్టడీ అవర్స్ నిర్వహిం చడం అభినందనీయమ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వివిధ ఆక్టివిటీల ఆధారిత బోధన అందిస్తున్నా మని తెలిపారు. అలాగే సైన్స్ ఫెయిర్లు,సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థు ల్లో ఆలోచనా శక్తి,సృజనాత్మ కత పెంపొందించే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి. రవీందర్, బలరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొ న్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు పిర్యాదు చేయవచ్చు

**హైదరాబాద్ /శేరిలింగంపల్లి జూన్ 15 (తెలంగాణ వాణి విలేకరి)**
చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎవరిపైన అయినా కూడా జాతీయ మానవ హక్కుల కమీషన్ లో పిర్యాదు చేయడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని, అబిడ్స్ లో ఒకరోజు మానవ హక్కుల శిక్షణ తరగతులు నిర్వహించారు. నేషనల్ వైస్ చైర్మన్ డా.రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్, తెలంగాణా హైకోర్టు ప్రముఖ న్యాయవాది కడారి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కులు, వాటి ప్రాముఖ్యత గురించి వాటిని చట్టభద్ధంగా ఎలా రక్షించుకోవాలో వివరించారు. ప్రజలకు తమ హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, ఇతరుల హక్కులను గౌరవించడానికి సమాజంలో మానవహక్కులను ప్రోత్సహించడానికి సహాయపడతాయని కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. మానవ హక్కులు అంటే ఏమిటి, భారత రాజ్యాంగంలోని వాటి విలువలు, ప్రాముఖ్యత చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణకు సంబంధించిన



ప్రభుత్వ విధానాల గురించి మాట్లాడారు. మానవ హక్కుల ఉద్యమంలో శిక్షణ తరగతులు ముఖ్యమైన భాగమని, సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. అవినీతి, అక్రమాలు, నిరంకుశ పాలనకు అడ్డుకట్ట వేస్తామని పేర్కొన్నారు. మానవ హక్కుల గురించి నేర్చుకోవడంలో అంతర్భాగంగా హక్కులతో పాటు వచ్చే బాధ్యతలను కూడా తెలుసుకోవాలని సూచించారు. జాతి, కులం మతం, భాష, లింగం, వర్గం వర్ణం లేదా ఇతర హోదాలతో సంబంధం లేకుండా ప్రతి మనిషికి స్వాభావికమైన హక్కులు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణా హైకోర్టు ప్రముఖ న్యాయవాది కడారి రమేష్ మాట్లాడుతూ జీవించే హక్కు, స్వేచ్ఛ, బానిసత్వం హింస నుండి విముక్తి, అభిప్రాయ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని విద్య హక్కు వంటి అనేక హక్కులు మానవ హక్కుల పరిధిలోకి వస్తాయని వివరించారు. సివిల్, క్రిమినల్, కేసులు వాటి సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలాని చట్టాలను, రాజ్యాంగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. అనంతరం నూతన సభ్యులకు ఐడి కార్డులు, నియామాక పత్రాలు అందచేసి బాధ్యతగా సమాజంలో నడుచుకొని పని చేయాలనీ విజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కడారి రమేష్, తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ స్వరూప రాణి, డైరెక్టర్ డా. గజ్జెల కరుణ, సూర్యాపేట జిల్లా చైర్మన్ నజీర్ పాషా, శేరిలింగంపల్లి నియోజకవర్గం ట్రెజరర్ గౌస్ ఉద్దీన్, నెంబర్ మహమ్మద్ సాబీర్ అహ్మద్, మహమ్మద్ ఫెరోస్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నుంచే టీఆర్ఎస్ రాజకీయాలకు శ్రీకారం

- సింగరేణిలో కార్మికుల సంఖ్య తగ్గించే ప్రయత్నాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్లే సంస్థకు నష్టం
- ప్రజల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండా ఎగరేస్తాం : కవిత

**మంచిర్యాల, జూన్ 15 (తెలంగాణ వాణి)**
మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన ‘బొగ్గుబాయి’ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొని మీడియాతో మాట్లాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల సమస్యలు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు. మంచిర్యాల నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని, ప్రజల మద్దతుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పార్టీ జెండా ఎగరవేస్తామని ఆమె ప్రకటించారు. తెలంగాణ కోసం పోరాడిన శక్తులు మళ్లీ ప్రజల తరఫున నిలబడతాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో కార్మికుల సంఖ్యను క్రమంగా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని, అండం ‘గ్రౌండ్ మైనింగ్‌ను ప్రోత్సహిస్తే మరింత ఉద్యోగాలు కల్పించవచ్చని అభిప్రాయపడ్డారు. సింగరేణి కార్మికులకు సరైన వసతులు కల్పించకపోవడం, పెండింగ్ ప్రమోషన్లు నిలిపివేయడం, ఉద్యోగ



నియామకాలలో జాప్యం వంటి అంశాలు కార్మికుల్లో అసంతృప్తి పెంచుతున్నాయని అన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై క్రమశిక్షణ పేరుతో ఒత్తిడి పెంచడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగానే సింగరేణి నష్టాల బాట పట్టిందని ఆమె ఆరోపించారు. సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించి ఉంటే సంస్థ పరిస్థితి మెరుగ్గా ఉండేదని అన్నారు. అలాగే కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తున్నామని, వాటి అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాల కోసం మరిన్ని కోల్ బ్లాకులు సాధించాలని, సింగరేణి ప్రయోజనాల పరిరక్షణలో చొరవ చూపాలని సూచించారు. కార్మికులకు ఆదాయపన్ను భారం తగ్గించడం, డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించడం, గృహ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, వేలాది కుటుంబాలకు జీవనాధారం అని పేర్కొన్న కవిత, సంస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సింగరేణి కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు

## అక్రమ మట్టి తవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు
- రైతుల మట్టిని ఇతర ప్రాంతాలకు తరలింపు

**మంచిర్యాల, జూన్ 15 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని జైపూర్ మండల పరిధిలో ఎల్కంటి, శెట్టిపల్లి, కుందారం, నర్సింగాపూర్ గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేసినట్లు డీఎస్పీ ధర్మ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు రేగుంట రాకేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, జైపూర్ మండలంలోని ఎల్కంటి గ్రామంలో చెరువులో పూడిక మట్టి తొలగింపునకు అనుమతులు తీసుకున్న గుడిపేటకు చెందిన మట్టి వ్యాపారి, ఆ పనులను పెద్దపల్లికి చెందిన ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా అధ్యక్షుడికి అప్పగించి సంయుక్తంగా నిర్వహిస్తున్నారని



ఆరోపించారు. రైతులకు చెందాల్సిన మట్టిని మంచిర్యాల, పెద్దపల్లి ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు మరియు ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం స్థానికులు మట్టి తరలిస్తున్న లారీలను అడ్డుకోవడంతో కొందరు రైతులను ముందుకు తీసుకొచ్చి లారీల రాకకు మద్దతు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాగే, సంబంధిత చెరువులో మట్టి తవ్వకాల అనుమతి ఈ నెల 4వ తేదీతో ముగిసినా, అనంతరం కూడా అధికారుల కళ్లుగప్పి మట్టి లారీల రవాణా కొనసాగించారని పేర్కొన్నారు. దీనిపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో, బాండ్ పేపర్ అగ్రిమెంట్ ఆధారంగా మట్టి తరలింపును కొనసాగించే ప్రయత్నాలు జరిగినట్లు ఆరోపించారు .రైతులకు ఉపయోగపడాల్సిన మట్టిని ఇతర జిల్లాలకు తరలిస్తూ భారీగా లాభాలు పొందుతున్నారని ఆరోపిస్తూ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన రేగుంట రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు.. కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్:జూన్ 15 (తెలంగాణ వాణి)**
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరి ష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారు లను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో ప్రజావాణి నిర్వ హించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు),అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ స్వామి ఆర్డీవో షర్మిల,కలెక్టరేట్ ఏవో సుధాకర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు,వినతు లు స్వీకరించారు .ప్రజావాణి కి మొత్తం 256 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 142,కరీంనగ ర్ నగరపాలిక సంస్థకు 60 వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



ఇప్పటికే వ్యవసాయ శాఖ, విద్యా శాఖల అధికారులతో మొదటి విడత రివ్యూ మీటింగ్ నిర్వహించామ న్నారు. బుధవారం నిర్వహించే రెండో విడత మీటింగ్ కి నివేదికలతో హాజరుకా వాలని సూచించారు. మంగళ వారం జడ్పీ కార్యాలయంలో డీపీఓ,డీఆర్డీఓ అధికారులతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పెండింగ్ కోర్టు కేసులు,దరఖాస్తులు, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని హాయ్ శాఖల అధికారులను ఆదేశించారు.
ఈవారం యాక్షన్ ప్లాన్, తనిఖీ రిపోర్టులను శుక్రవారం సాయంత్రం లోగా సమర్పిం చాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ శాఖల వారీగా రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు మినహాయింపు కల్పించాలి

**జిల్లా కలెక్టర్‌కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి**
**కరీంనగర్ టౌన్:జూన్ 15, (తెలంగాణ వాణి)**
జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు మినహాయింపు కల్పించేలా చర్యలు తీసుకో వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను కోరారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టులు ఎదు ర్కొంటున్న ఆర్థిక ఇబ్బంది లు,వారి కుటుంబాల పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో చాలా మంది జర్నలిస్టులు తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తూ, తమ పిల్లల విద్యాభ్యాస ఖర్చులను భరించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వివరించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ,జిల్లాలో దాదాపు 80 శాతం మంది జర్నలిస్టులు స్థిరమైన ఆదాయం లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల కారణంగా తమ పిల్లలను చదివించడం భారంగా మారిందని పేర్కొ న్నారు. జర్నలిస్టుల కుటుం బాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారి పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న 2026-27 విద్యా సంవత్సరానికి



సంబంధించి జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఫీజు మినహాయింపు అమలు చేసేలా ప్రత్యేక జీవో లేదా సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పీఎస్ రవీంద్ర, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్,భూపతి సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము గణేష్,లక్కం సురేష్, కార్యదర్శులు కిరణ్,ఎండీ ఖాజా,నాయకులు సుదర్శన్ రెడ్డి,అనిల్,హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు యోహాన్, దీక్షిత్,గౌతమ్,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్‌కు 'టీఎస్‌జేయూ'వినతిపత్రం**



**కరీంనగర్:జూన్ 15 (తెలంగాణ వాణి)**

ర్నలిస్టు ల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మా ణం,హెల్త్ కార్డుల సమస్యల ను తక్షణమే పరిష్కరిం చాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోట ల్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.అనిల్ కుమార్,జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ మాట్లాడు తూ ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రజలకు చేరవేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గతంలో జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ,ఇప్పటి వరకు ఎన్‌ఓసీలు మంజూరు చేయలేదని తెలిపారు.వెంట నే ఎన్‌ఓసీలు జారీ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్,రాష్ట్ర నాయ కులు సంపత్,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సురేష్,కోశాధికారి సూదుల వెంకటరమణ,ఉపాధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్,ఆర్గనై జింగ్ సెక్రటరీ భాస్కర్, జాయింట్ సెక్రటరీలు సతీష్, ఆవుల శ్రీనివాస్,ఈసీ సభ్యుడు చింతం వెంకటేష్, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక**

ఇటీవల నిర్వహించిన టీఎస్‌జేయూ జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్,ప్రధాన కార్యదర్శిగా బొడిగె సురేష్, కోశాధికారిగా సూదుల వెంకటరమణ,ఉపాధ్యక్షు డిగా పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్, జాయింట్ సెక్రటరీ లుగా సతీష్,ఆవుల శ్రీనివాస్, ఈసీ సభ్యుడిగా చింతం వెంకటేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

## శాతవాహనలో జాతీయ సేవా పథకంపై సమీక్ష

**వాలంటీర్ల సేవలను విస్తరించి సమాజ కార్యక్ర మాలు పెంచాలి -డాక్టర్ మనోహర్**



**కరీంనగర్ టౌన్:జూన్ 15 (తెలంగాణ వాణి)**

శాత వాహన విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులతో సమీక్ష లో విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ మాట్లాడుతూ ప్రోగ్రాం అధికా రులు తమ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ కార్యక్ర మాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని,వాలంటీర్ల సేవలను విస్తరించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ హరిత దళం,తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి బాధ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వ్యర్థాల సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అవలంబించా ల్సిన నాలుగు రంగుల చెత్తబుట్టల విధానం గ్రీన్ బ్లూ రెడ్ బ్లాక్ విధానాన్ని సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిరుపతి రెడ్డి జాతీయ సేవా పథకం యొక్క ప్రాధాన్యతను వివ రించారు.ఈ సమీక్ష సమావే శంలో కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్,కోఆర్డినేటర్ డాక్టర్ మనోహం ",డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి,డాక్టర్ కంచు తిరుపతి, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ ప్రదీప్ రాజ్,డాక్టర్ అనిల్ కుమార్,డా.భాగ్యలక్ష్మి,డాక్టర్ వై ప్రసాద్,వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం.

**వేల్పుల పూజ మండల వ్యవసాయ అధికారి.**

**హుస్నాబాద్, జూన్ 15 (తెలంగాణ వాణి)**



రైతులకు యూరియా పంపిణీని పారదర్శకంగా, సక్రమంగానిర్వహించేందుకు జూన్ 16 నుంచి యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా బుకింగ్ సమయంలో రైతులు తమ పంట సాగు విస్తీర్ణ నిర్ధారణ ప్రక్రియలో సాగుకు అనుకూలమైన మొత్తం భూమి విస్తీర్ణాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తప్పుడు వివరాలు నమోదు చేయకుండా, వాస్తవ సాగు వివరాలను మాత్రమే నమోదు చేయాలని కోరారు.

రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిబంధనల ప్రకారం అవసరమైన యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా బుకింగ్ ప్రక్రియలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బంది రైతులకు పూర్తి సహకారం అందిస్తారనిచెప్పారు.అందరు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యూరియా బుకింగ్ ప్రక్రియ లోభాగస్వాములుకావాలని, వ్యవసాయ శాఖకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ విజ్ఞప్తి చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ నెం. 6 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలి

పినపాక : గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ నెం. 6 లేదా జీఓ నెం. 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓటరు లిస్టు నుండి ఒక్క ఓటు కూడా తొలగకుండా చూడాలి

- బిఎల్ ఏ-2లకు పిసిసి సమన్వయకర్త నమిండ్ల శ్రీనివాస్ దిశానిర్దేశం
- బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి : సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- సర్ పేరుతో బీజేపీ ఓట్ల కుట్ర.జిల్లా లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేశం

**కరీంనగర్:జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**





చొప్పదండి ఎమ్మెల్యే, కరీంన గర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి పిసిసి ఉపాధ్యక్షులు కరీంన గర్,చొప్పదండి నియోజక వర్గాల సమన్వయ కర్త నమిండ్ల శ్రీనివాస్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో పాటు చొప్పదండి నియోజకవర్గ బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఇతర ముఖ్య నేతలు హాజరైనారు. పిసిసి సమన్వయకర్త నమిండ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పక్షాన బిఎల్ ఏ 2 లుగా నియమితులైన వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. చొప్పదండి నియోజకవర్గం లోని 6 మండలాలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలు,ఈ ప్రాం తంలో ఈ ప్రాంతంలో సర్ పేరుతో చేపట్టే ఓటర్ మ్యాపిం గ్ ప్రక్రియలో అయినప్పటికీ ఈ విషయంలో స్థానిక కాంగ్రె స్ పార్టీ నాయకులు ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి ఉంటుం దని మండల కాంగ్రెస్ అధ్యక్షు లు తెలియజేసినారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సర్ స్పెషల్ ఇంటె న్సివ్ రివిజన్ రివిజన్ గురించి వివరించడంతో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని దక్షిణాది రాష్ట్రాల్లో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగించే ప్రక్రియను చేపడుతుందని,ఈ విషయ మై ప్రజలకు సంపూర్ణ అవగా హన కల్పించవలసిన బాధ్య త కాంగ్రెస్ పార్టీ బిఎల్ ఏ 2 ల పై ఉందని వెల్లడించారు. నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ ఎమ్మెల్యేలు మంత్రులు వెళ్లలేరు కానీ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకున్న సత్యం దుబాయ్ వెళ్లి మృతదేహాలను తరలిం చడంలో కృషి చేయడం, మృతుల కుటుంబాలకు భరోసా కల్పించడం అభినం దించదగ్గ విషయమన్నారు. భారత రాజ్యాంగంలో సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు కల్పించిన ఒక ఓటు హక్కు బీహార్ నుండి మొదలు పెడితే ప్రతిపక్ష పార్టీలు ఉన్న ప్రతి చోట ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి పోచో టికి పాల్పడుతుంది.దీనిపై భారత ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం జరిగింది. పశ్చిమ బెంగాల్లో ఇటీవల జరిగిన ఎన్నికలలో భాగంగా దాదాపు 65 లక్షల ఓట్లు తొలగించడం జరిగింది, అదే మాదిరిగా మన రాష్ట్రం లో కూడా కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. చొప్పదండి ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం ను మరోసారి గెలిపించుకోవా లంటే పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో బలంగా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ గురించి పూర్తి అవగా హన కలిగి ఉండాలి. ప్రభుత్వ పరంగా ఎన్నికల సంఘం వారిచే బూత్ లెవెల్ ఆఫీసర్ ఉంటారు.మన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా బూత్ లెవెల్ ఏజెంట్ 2 ఉంటారు, బూతులు ఆఫీసర్లు మీ వద్దకు వచ్చి ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ఇస్తారు,ఒక ఇంటిని వారు మూడు సార్లు సందర్శించ వలసి ఉంటుంది,ఒక చిన్న కారణం చేతను ఓటర్ను తొలగించే పరిస్థితి రాకుండా మనం జాగ్రత్త వహించాలి, బూతులు ఏజెంట్ ద్వారా బూతులు ఆఫీసర్ కు మన ఓటర్ యొక్క సమాచారం వివరాలు అందించాలి. రాష్ట్రస్థాయిలో ప్రధాన ఎన్నికల అధికారి,జిల్లా స్థాయిలో ఎన్నికల అధికారి, మండల రిటర్న్ అధికారి బూత్ లెవెల్ అధికారి ఉంటారు,వీరందరూ సమన్వ యం చేయడం కోసం మన కాంగ్రెస్ పార్టీ పక్షాన అదే బూత్ లో ఓటర్ అయి ఉండి అదే ప్రాంతానికి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ ఉంటా రు.బిఎల్ ఏ అందుబాటులో లేని సందర్భంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పర్యవే క్షణ చేయవలసి ఉంటుంది. సర్ ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఫారం 6,7,8 తో పాటు ఈ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్ లెట్ అందజే యడం జరుగుతుంది, ముఖ్యంగా నిరక్షరాస్యులకు పార్టీ శ్రేణులు పూర్తి సహకారా లు అందించవలసి ఉంటుంది.

జులై 31 తర్వాత ముద్రించ బడిన ఓటర్ లిస్టులలో అభ్యంతరాలు ఉంటే సంబం ధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. ప్రతి గ్రామంలో ప్రతి బూతులు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర ఓటర్ సవరణ విషయంలో బూత్ లెవెల్ ఆఫీసర్ల పనితీరును కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు పర్యవేక్షించడం పరిశీలించడం పట్ల బాధ్యత ఉంటుంది అని అన్నారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ప్రతి బూతులు సముద్ర ఓటరు సవరణ ప్రక్రియ కొనసాగు తుంది.బూతులు భాగంగా ఏ ఒక్కరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉంది. సమగ్ర ఓటర్ సవరణ ప్రక్రియ కు సంబంధించి పిసిసి అధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ మనకు వివరించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన బ్లాక్ మండల పట్టణ గ్రామ అధ్యక్షులకు ప్రజాప్రతినిధులకు నామినేటెడ్ పదవులలో కొనసాగుతున్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు. సరిగ్గా రెండు సంవత్సరాల కిందట ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఏర్పడి దేశంలో ఈ ప్రభుత్వం ఏ పార్టీ చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం లో అమలు జరుపుకుంటున్నాం మనం. గత ప్రభుత్వం నాడు సుమతి సోనియా గాంధీ మిగులు బడ్జెట్ తో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే 10 ఏళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఏడు ఎనిమిది లక్షల కోట్ల అప్పులకు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా చేసింది.అయినప్పటికీ ఇచ్చిన మాట మేరకు ఏ ఒక్క సంక్షేమ పథకం అప్పుల పేరుతో ఆర్థిక భారంతో ఆగిపోకూడదని రెండు లక్షలు రైతు రుణమాఫీని ఏకకాలం లో చేసిన పార్టీ ఈ భారత దేశంలో కేంద్రం కాంగ్రెస్ పార్టీ తరఫున మాత్రమే సాధ్యమైంది,గతంలో కెసిఆర్ వరేస్తే ఉరే అన్నారు మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీరు వరి పండించండి సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనసిచ్చి సోదరులకు అండగా నిలబడడం జరిగింది. ఈ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నది రేవంత్ అన్న సర్కార్ 10 ఏళు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం ఇస్తే ఈ చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క పేదోడికి కూడా ఒక్క గుడిస కూడా కట్టి ఇవ్వలేదు,కాంగ్రెస్ సర్కార్ ఈ నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయ లు ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించింది, ప్రతి గ్రామంలో నేడు ఉన్న ఇళ్ల గృహప్రవేశాలు జరుపు కొని సొంతింటి కల నెరవేర్చుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారు.

తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గౌరవిస్తూ తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికి ఉచితంగా సన్నబియ్యం అందజేస్తూ పేదవాడి కడుపు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.నాకు ఓటు వేసి గెలిపించిన చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరికీ పాదాభివందనం చేస్తున్నాను. నాకోసం జెండాలు పార్టీలు పక్కన పెట్టి పనిచేసిన ప్రతి ఒక్కరికి వారి రుణం తీర్చుకో వడానికి పనిచేస్తాను.

నియోజకవర్గ అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడడం జరిగింది, దానికి వారు అన్ని రకాల సహకరిస్తామని తెలిపినారు. ఈ నియోజకవర్గ రైతంగానికి కుడి ఎడమ కాలువలు నిర్మాణం పూర్తి చేసి ఆ నీళ్లతో చొప్పదండి నియోజకవర్గ రైతన్నల కాళ్లు కడుగుతాం. బిఆర్ఎస్ పార్టీ నేతలే వారి పార్టీ నేతలపై కేసు పెట్టుకొని ఆ కేసులను తప్పుదోవ పట్టిస్తున్నారు.గత పాలకులు ఏం పని చేసినారు,కమిషన్ల కోసం ఏ పనులు చేసినా రు,ప్రతిఫలం ఆశించకుండా ఇచ్చిన మాట కోసం నన్ను గెలిపించిన ఈ ప్రజల కోసం నేను ఏమి పని చేస్తున్నాను నియోజకవర్గ ప్రజలు గమని స్తున్నారు.నేను ఎవరి ప్రలోభా లకు లొంగే వ్యక్తిని కాను, ఐదు సంవత్సరాలలో నేను చేసే పని నాకు కొలమానం అవుతుంది. గతంలో కొండగట్టులో రోడ్డు ప్రమాదం జరిగి 150 మంది మృతి చెబితే నాటి ముఖ్య మంత్రి కెసిఆర్ ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. కానీ ఇటీవల కొండగట్టులో అగ్నిప్రమాదం జరిగితే కేవలం 42 రోజులలో బాధితులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేత నష్టపరిహారం అందిం చడం జరిగింది. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా చివరి ఊపిరి ఉన్నంతవరకు నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తాను.గతం కంటే రుక్మిణి తో నన్ను గెలిపించే కాంగ్రెస్ పార్టీ సైనికులు ఇప్పుడు ఉన్నారు

మండలంలో పబ్లిక్ స్కూల్ తీసుకొచ్చినాము,నారాయణ పూర్ రిజర్వాయర్ కోసం 23 కోట్ల రూపాయలు తీసుకువచ్చాము,బోయినపల్లికి మినీ స్టేడియంలో మంజూరు చేయించాము,గంగాధర లో డిగ్రీ కళాశాల మంజూరు చేయించాము,బిఆర్ఎస్ నేతలు వారి ప్రభుత్వ హయాంలో ఏమి చేసినారో చెప్పాలి. ఇప్పటికైనా విపక్షాలు బుద్ధి తెచ్చుకొని ఈ నియోజకవర్గం పట్ల ప్రేమ ఉంటే అభివృద్ధికి సహకరించాలి.ఎస్ ఐ ఆర్ పశ్చిమబెంగాలలో ఈ ప్రక్రియ ద్వారా ఓట్లను తొలగించి బిజెపి అధికారంలోకి వచ్చింది.ఒక బూతు నుండి 10, 20 ఓట్లు తొలగించిన దాని ప్రభావం చాలా ఉంటుంది. అందుకే కాంగ్రెస్ సైనికుడు వారి అధ్యక్షుడిగా బాధ్యతలు భుజాలపై ఎత్తుకొని ఈ సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో క్రియాశీలకంగా పని చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్,పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కర్ర సత్య ప్రసన్న రెడ్డి,ముత్యం శంకర్ గౌడ్,అన్నమనేని నరసింహారావు వెలిచాల తిరుమలరావు,మహేష్, బత్తిని శ్రీను,సునీత,కొల రమేష్,రామిడి రాజిరెడ్డి,జవ్వాజి హరీష్, మంథని మహేందర్, కూస రవీందర్,పురం రాజేశం,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,బుచ్చన్న, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్,సువీన్ యాదవ్ ,నేరెళ్ల ఆంజనేయులు గౌడ్, ముద్దసాని రంగన్న,దారం ఆదిరెడ్డి,దూస రాజమౌళి, భూషణ వేణి తిరుపతి,భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,వెన్నెల రమణారెడ్డి,మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# జమ్మికుంట మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల భారీ దాడి

- మూడు అక్రమ ఇసుక డంప్‌లు,రెండు ట్రాక్టర్లు సీజ్
- సుమారు 150 ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం
- అక్రమార్కులను వదిలిపెట్టేది లేదు : సీపీ గౌస్ ఆలం

**జమ్మికుంట జూన్ 15 (తెలంగాణ వాణి విలేకరి)**

కరీంనగర్ జిల్లా పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా,నిల్వలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా తీవ్రం చేశారు.ఇందులో భాగంగా సోమ వారం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహిం చారు.?ఈ దాడుల్లో గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచిన మూడు భారీ అక్రమ ఇసుక డంప్‌లను పోలీసులు కనుగొని,సీజ్ చేశారు.అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా విలాసాగర్ పరిసర ప్రాంతాల నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అక్కడికక్కడే పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న వివరాలు**

ఒక పెద్ద ఇసుక డంప్‌లో సుమారు 100 ట్రాక్టర్ల లోడుల ఇసుకను





గుర్తించారు.?మిగి లిన రెండు ఇసుక డంప్‌లలో కలిపి మరో 50 ట్రాక్టర్ల లోడు ల ఇసుక నిల్వలను సీజ్ చేశారు.మొత్తంగా దాదాపు 150 ట్రాక్టర్ల లోడుల అక్రమ ఇసుకతో పాటు,రవాణాకు ఉపయోగిస్తున్న 2 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.?సీజ్ చేసిన మొత్తం ఇసుక నిల్వలను,వాహ నాలను తదుపరి చట్టపర మైన చర్యలు మరియు సమగ్ర విచారణ నిమిత్తం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

**సీపీ హెచ్చరిక**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,అనుమతులు లేకుండా సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తవ్వి నా,నిల్వ ఉంచినా,రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటా యని సీపీ గౌస్ ఆలం ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని,నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు మైనింగ్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల పిల్లల చదువుల్లో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

- జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్‌కు టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) వినతి
- జర్నలిస్టుల పిల్లల పేరు మీద ఆయా పాఠశాలకు ఆదేశాలు జారీ చేస్తామని ఏడీ హామీ : జర్నలిస్టుల హర్షం

**కొత్తగూడెం, జూన్ 15 (తెలంగాణ వాణి)**



జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, వారి చదువులకు ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని టీయూ డబ్ల్యూజే (టీజెఎఫ్) హెచ్ - 143 యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, ఎండి షఫీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్‌కు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ?ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించే క్రమంలో జర్నలిస్టులు ఎన్నో సవాళ్లను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న విద్యా ఖర్చుల కారణంగా జర్నలిస్టుల కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యాశాఖ ఏడి సానుకూల స్పందన:**

జర్నలిస్టుల వినతిపై జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీకి సంబంధించి జిల్లాలోని ఆయా పాఠశాలకు జర్నలిస్టుల పిల్లల పేరు మీద త్వరలోనే స్పష్టమైన ఆదేశాలు (ఆర్డర్స్) జారీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ?విద్యాశాఖ ఏడీ ఇచ్చిన ఈ హామీ పట్ల టీయూడబ్ల్యూజే నాయకులు, స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) హెచ్ - 143 యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిన ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు, ప్రతినిధులు కృష్ణారావు, ప్రవీణ్, శామ్, నరేష్, సూరి, ఫహీమ్, సురేష్, మొగిలి, రాము, షకీల్, రబ్బాని, రాందాస్,లక్ష్మణ్,మురళి, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అంగన్వాడి లో ఆరోగ్యకరమైన ఆహారం, ఆటపాటలతో కూడిన విద్య - సీడీపీఓ వాణిశ్రీ



**జగిత్యాల /బుగ్గారం:15( తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామములో అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందజేస్తూనే, ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్టు సీడీపీఓ వాణిశ్రీ తెలిపారు. వెల్గొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణులతో ఆమె సమావేశం ఏర్పాటు చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు రెండు జతల యూనిఫాం అందజేస్తున్నామన్నారు. మూడు, నాలుగేండ్ల పిల్లలకు సరిపడ పుస్తకాలు అందుబాటులో ఉన్నట్టు వివరించారు. సర్పంచ్ నీలం నందిని సంతోష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు తల్లిలాగా చూసుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. బాలల శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రభుత్వం అందజేస్తున్న వసతులను వినియోగించుకోవాలని కోరారు. ఉప సర్పంచ్ బంద్ర అంజయ్య మాట్లాడుతూ.. అంగన్వాడీల్లో అందించే ప్రోటీన్ ఫుడ్ ప్రతి చిన్నారి విధిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి శైలజ, ఏఎన్ఏం జయసుధ, అంగన్వాడీ టీచర్లు పద్మ, రమాదేవి, రజిత, ఆశాలు శారద, నాగమణి, మంగ, వార్డు మెంబర్ ధనశ్రీ పాల్గొన్నారు

## విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన త్రిమూర్తులు పొన్నాడ

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 15(తెలంగాణ వాణి విలేకరి)**



శేరిలింగంపల్లి నేటి నుండి ప్రారంభం కానున్న 2026-27 విద్యా సంవత్సరానికి అన్ని పాఠశాలల యాజమాన్యాలకు ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్మం డల ప్రధాన కార్యదర్శిలయన్ డా.పొన్నాడ త్రిమూర్తులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి నూతన ఆశయాలు, లక్ష్యాలు, అవకాశాలను తీసుకురావాలని కోరుకుంటున్నాము.విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని విద్యా, క్రీడా సాంస్కృతిక రంగాలలో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామనీ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలకు. ప్రతి విద్యార్థికి విజయవంతంగా ఉండాలనిఆశిస్తూ విద్యార్థుల అందరికీ శుభాకాంక్షలు.

## ఓయూప్రొఫెసర్స్ కాలనీమట్టిరోడ్లతో 60 ఫీట్ రోడ్డు



**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 15(తెలంగాణ వాణి విలేకరి)**
కొండాపూర్ ఒకటి ఐటీ సంస్థలుభారీ నివాస సముదాయాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్న ఈ ప్రాంతంలోని కొన్ని కాలినిలో ఇంకా మౌలిక సదుపాయాలు కోసం ఎదురుచూడాల్సి వస్తుంది కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేట్ అభ్యర్థి ఆగ్రహం వ్యక్తం చేశారు కొండాపూర్ డివిజన్లోని ఓయూ ప్రొఫెసర్ కాలనీలో రోడ్లు పూర్తిగా మట్టి మయంగా ఉండటంతో స్థానిక ప్రజల త్రివేమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సోమవారం ప్రజావాణిలో కమిషనర్ కు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పూర్తిగా సిసి రోడ్లు వేస్తారని హామీ ఇచ్చినారు ఈకార్యక్రమంలో మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ కొండాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ కార్పొరేట్ అభ్యర్థి సీనియర్ బిఆర్ఎస్ నాయకులుమిద్దెల మల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## లఅమ్మ పేరుతో ఒక్క మొక్క' కార్యక్రమానికి బావోజితండాలో శ్రీకారం



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 15 (తెలంగాణ వాణి)**
తల్లి ప్రేమను స్మరించుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా 'అమ్మ పేరుతో ఒక్క మొక్క' అనే వినూత్న కార్యక్రమాన్ని బావోజితండా గ్రామంలో ఆటో బజాజ్ షోరూం మార్కెటింగ్ మేనేజర్ వాంకుడోత్ హనుమంతు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దానిని సంరక్షిస్తూ ప్రకృతికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఇది తల్లి రుణం తీర్చుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు పచ్చని కానుక అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ మంచి కార్యక్రమం విజయవంతం కావాలని, మరెందరికో ఆదర్శంగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. 'అమ్మ పేరుతో ఒక్క మొక్క -- భవిష్యత్ తరాలకు పచ్చని కానుక' అనే నినాదంతో గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది.

# ఆధునిక ఏ.ఐ సృష్టికర్తగా భారత్ అవతరించబో తుందా....

మిథోస్,ఫేబుల్ మోడళ్లను నిరోధించడానికి అమెరికా చర్యలు తీసుకోవడంతో ఏ.ఐ సార్వభౌమాధికార వాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఏఐ సంస్థ ఆంత్రోపిక్ యొక్క మిథోస్ మరియు ఫేబుల్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌కు ప్రాప్య తను పరిమితం చేయాలన్న అమెరికా ఆకస్మిక నిర్ణయం, భారత ఏఐ స్టాక్‌ను అభివృద్ధి చేసే సార్వభౌమ ప్రయత్నాల కు మద్దతుఇవ్వడంలో నెలల తరబడి సందేహాలు మరియు పరిమిత వనరులతో సతమ తమైన భారత ప్రభుత్వంలోని జాతీయ భద్రతావాదులకు "మేము ముందే చెప్పాం కదా" అనే భావనను కలిగిస్తోంది.

"ప్రపంచీకరణ అంతమైంది, భారత్ తన దారిని తానే వెతుక్కోవాలి,"అని ఆంత్రోపిక్ ఎగుమతి నియంత్రణలను ప్రకటించిన కొద్దిసేపటికే జోహో వ్యవస్థాపకుడు, భారత జాతీయ భద్రతా సలహా మండలి (ఎన్ఎస్ఏబీ) సభ్యుడు అయిన శ్రీధర్ వేంబు ఎక్స్‌లో ప్రకటించారు. "ఇప్పుడు మన ప్రభుత్వం ఏమి చేయగలదు? భారతదేశంలోని సంస్థలు భారతీయ మరియు చైనీస్ ఓపెన్-సోర్స్ చిన్న నమూనా లను స్వీకరించేలా చూడాలి. కొద్దిపాటి ప్రయత్నంతో, మనం వాటిని విజయవంతం చేయగలం. అయినా, మీకు అమ్మడానికి కూడా ఇష్టపడని వారికి డబ్బు ఎందుకు చెల్లించాలి?" అని ఆయన పోస్ట్ చేశారు.

శుక్రవారం సాయంత్రం, అమెరికా ప్రభుత్వం తమ సొంత కంపెనీలోని వారికి కూడా,అమెరికా పౌరులు కాని వారికి మైథోస్ మరియు ఫేబుల్ యాక్సెస్‌ను నిలిపివే యమని ఆంత్రోపిక్‌ను ఆదేశిం చింది.

దశాబ్దాలుగా మానవ పరిశోధ కులు సైతం గుర్తించలేని సైబర్ సెక్యూరిటీ లోపాలను కనుగొని,సరిదిద్దడంలో మిథోస్ అనే మోడల్ అత్యంత విజయవంత మైందని ఆంత్రోపిక్ సంస్థ పేర్కొంటోంది.

ఏఐ-జనరేటెడ్ సైబర్ దాడులు భారతీయ కంపెనీలకు,ప్రభుత్వ సంస్థలకు ముప్పుగా పరిణమించవచ్చనే ఆందోళనల నేపథ్యంలో, భారత్ మిథోస్‌కు ప్రాప్యతను కోరింది.అలాగే,ఈ నెల ప్రారంభంలో కొంత ప్రాప్యత ను పొందేందుకు కొన్ని సంస్థలు ప్రాజెక్ట్ గ్లాస్‌వింగ్ అని పిలవబడే దానిలో చేరాయి.

ఇప్పుడు అంతరాయం కలగవచ్చు. ప్రాజెక్ట్ గ్లాస్‌వింగ్ విషయమై ఆంత్రోపిక్ మరియు అమెరికా ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతు న్న ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (MeitY) మరియు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు, ది హిందూ' అడిగిన ప్రశ్నలకు స్పందించలేదు.ఈ నెలలో మైథోస్‌లోకి ప్రవేశం పొందిన ట్లు సమాచారం ఉన్న ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14C), అలాగే వీవత్ ఆధ్వర్యంలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ జజు౼ా-అఅ కూడా స్పందించలేదు.

అమెరికా తీసుకున్న చర్య కారణంగా,సైబర్ భద్రతపై తక్కువ దృష్టి సారించే కొన్ని ప్రాజెక్టులు కూడా అంతరా యాలను ఎదుర్కొంటు న్నాయి.

క్లాడ్ యొక్క చెల్లింపు వినియోగదారులందరికీ అందుబాటులో ఉన్న ఫేబుల్‌పై విధించిన ఆంక్ష శనివారం నాడు తక్షణమే తొలగిపోయింది.




ఉదాహరణకు,వ్యవస్థాప కుడు మరియు జర్నలిస్ట్ అయిన విక్రమ్ చంద్ర ఎక్స్‌లో ఇలా అన్నారు,"ఈ రోజు ఫేబుల్‌లో నడవాల్సిన నా ప్రాజెక్ట్‌లు పూర్తిగా నిలిచి పోతాయి...అవును, ఫ్రాంటియర్ ఏఐకి రక్షణ కంచెలు చాలా అవసరం – మరియు ఆంత్రోపిక్ సంస్థ కూడా వాటి కోసం వాదించిం ది.కానీ జాతీయ సరిహద్దుల ను సృష్టించడం పరిష్కారం కాదు."

అత్యాధునిక ఏఐ నమూనా కు శిక్షణ ఇచ్చే విషయంలో భారతదేశ సామర్థ్యాలు చైనా కంటే వెనుకబడి ఉన్నాయి, పైగా ఆ దేశం కూడా కొన్ని అడుగుల దూరంలో ఉంది.

అమెరికాతో పోలిస్తే భారత దేశం వెనుకబడి ఉంది. ఆంత్రోపిక్ మరియు చాట్‌జి పిటి వంటి సంస్థలు తయారు చేసిన మరింత సమర్థవం తమైన అమెరికా మోడళ్లను అందుకోవడానికి,బీజింగ్‌లో డీప్‌సీక్ వంటి సంస్థలు ఉన్నాయి.ఇవి పెద్ద సంఖ్యలో కొంచెం పాత గ్రాఫిక్స్ ప్రాసె సింగ్ యూనిట్లను (GPUలను),అలాగే డేటా సెంటర్ సామర్థ్యం మరియు విద్యుత్‌కు పుష్కలమైన ప్రాప్యతను కలిగి ఉన్నాయి. అయితే,క్లాడ్స్ ఓపస్,మిథోస్ మరియు ఫేబుల్ వంటి పెద్ద భాషా మోడళ్లకు (ఎల్ఎల్ఎంలకు) శిక్షణ ఇవ్వడానికి భారతదేశా నికి అటువంటి వనరుల సామర్థ్యం సాపేక్షంగా పరిమి తంగా ఉంది.

మైథోస్‌కు ఒక ఊహాజనిత భారతీయ ప్రత్యామ్నాయం ఆకస్మిక భౌగోళిక రాజకీయ అంతరాయాలకు లోబడి ఉండనప్పటికీ,వాస్తవానికి అటువంటి ఎల్ఎల్ఎంను సృష్టిం చడం అనేది ఎన్విడియా వంటి సంస్థల నుండి సమృద్ధిగా లభించే ఖరీదైన AI చిప్‌లు,డేటా సెంటర్ సామర్థ్యం, ?మరియు అదనం గా విద్యుత్ లభ్యతపై కూడా ఆధారపడి ఉంటుంది.

ఖర్చులు పదుల బిలియన్ల డాలర్లలో ఉండటంతో,సార్వ భౌమ AI ప్రతిపాదకుల ఆశయాలు పరిమితమ య్యాయి.విదేశీ సాంకేతికతపై అతిగా ఆధారపడటాన్ని విమర్శిస్తూ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఈమెయిల్ ఇన్‌బాక్స్‌లను నిర్వహించేం దుకు తన సంస్థను నియ మించిన శ్రీ వేంబు కూడా ఒక వాస్తవికతను గ్రహించారు.

సామర్థ్యంపై ఒక ముఖ్యమైన గమనిక. "మనం మన ఆర్‌డిని మరింతగా విస్తరించుకోవాలి,"అని శ్రీ వేంబు అన్నారు.

సర్వం ఈ విషయంపై పనిచేస్తున్నారు,మేము కూడా పనిచేస్తున్నాము,కానీ గుర్తుంచుకోండి,సరికొత్త మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి భారీ గణిత బడ్జెట్‌లు మాత్రమే కాకుండా,ఆ గణితలు కూడా పరిమిత మైనవే.కాబట్టి ఈ రంగంలోకి అడుగుపెట్టడానికే అవసర మైనంత భారీ మొత్తంలో డబ్బును (దాదాపు ₹100 బిలియన్లకు పైగా!) మేము భరించలేము.ఒకవేళ ఆ డబ్బును సమకూర్చగలిగినా, అన్ని గణితలను మేము పొందలేము.ఏమైనప్పటికీ, ఈ ప్రాజెక్టు కోసం పదుల బిలియన్ల డాలర్ల నిధులను ఇవ్వమని ప్రభుత్వాన్ని అడగడం నాకు ఇష్టం లేదు.

"మరింత మెరుగైన ఉపయోగాలు,"అని ఆయన అన్నారు. జోహో చేపడుతు న్నటువంటి తక్కువ ఖర్చుతో కూడిన పరిశోధనను ఆయన సమర్థించారు.

"మనం చాలా వెనుకబడి ఉన్నాం, త్వరగా ముందుకు సాగడానికి ఒక జాతీయ మిషన్ అవసరం,"అని టెక్నాలజీ సంబంధిత విషయాలపై ప్రభుత్వానికి సన్నిహితంగా సలహాలిచ్చే ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ టి.వి.మోహన్‌దాస్ పై ఎక్స్ ఛానెల్‌లో అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వ కార్యక్ర మాలు చాలా నెమ్మదిగా ఉన్నాయి,పెద్దగా ప్రభావం చూపలేనంత చిన్నవిగా ఉన్నాయి.డీప్ టెక్ మరియు ఏఐ కోసం ఏటా ?50,000 కోట్ల నిధి,హైపర్ క్లౌడ్,హార్డ్‌వేర్ మరియు చిప్‌లను నిర్మించ డానికి ?2,00,000 కోట్ల ఈఎల్‌జీఎస్ ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్‌రి గ్యారెంటీ ఫండ్ మనకు అవసరం.

అయితే,కనీసం ఒక సంస్థ అయినా కొంత పురోగతిని సాధించింది:బెంగళూరుకు చెందిన సర్వం ఏఐ,చాలా ఎల్ఎల్ఎమ్‌లలోని యు.ఎస్. కేంద్రీకరణను ఎదుర్కోవడా నికి,ప్రత్యేకంగా భారతీయ పక్షపాతంతో శిక్షణ పొందిన 105 బిలియన్ పారామీటర్ల ఎల్ఎల్ఎమ్‌ను ప్రారంభిం చింది.ఈ మోడల్ కోడింగ్ పనులను చేయగల సామ ర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, ప్రతిష్ఠాత్మకమైన సైబర్- సెక్యూరిటీ పనుల కోసం ఇది ఒక అత్యాధునిక మోడల్‌గా నిలవడానికి చాలా దూరంలో ఉంది.

"మైథోస్ మోడల్‌ను ఉపయోగించిన నా కొందరు భారతీయ స్నేహితులు అది ఎంత భయంకరమైనదో నాకు నిజాయితీగా చెప్పారు,"అని గతంలో భారత ప్రభుత్వ, ప్రైవేట్ వెబ్‌సైట్లలో అనేక లోపాలను వెలికితీసిన సైబర్-సెక్యూరిటీ పరిశోధ కుడు సి.ఎస్.అక్షయ్ ఒక లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో పేర్కొ న్నారు."మీరు దేనినైనా దానికి చూపిస్తే చాలు,వారు మునుపెన్నడూ చూడని విధంగా అది లోపాలను బయటపెడుతుంది."తక్కువ అధునాతన ఎల్ఎల్ఎంలు ఇలాంటి సాఫ్ట్‌వేర్ బగ్‌లను కనుగొనడం వల్ల మైథోస్‌కు వచ్చే స్పందనలు అప్పుడ ప్పుడు కొంతమేరకు తగ్గుతున్నప్పటికీ,దాని నిజమైన సామర్థ్యం ప్రాజెక్ట్ గ్లాస్‌వింగ్ సభ్యులకే పరిమితమై ఉంది.వీరిలో కొద్ది డజన్ల మంది మాత్రమే ఉన్నారు,వారిలో ఎక్కువ మంది అమెరికాలోనే ఉన్నారు.

**ఇరికి మహేష్**
**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**
**జాతీయ అవార్డు గ్రహీత**
**యువ న్యాయవాది.**
**9866135431**



## మాంటిసోరి స్కూల్ దోపిడీపై కలెక్టర్‌కు 'నంగారా భేరి' ఫిర్యాదు!

**టేకులపల్లి ,జూన్ 15 (తెలంగాణ వాణి)**
ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా హక్కు చట్టాన్ని అపహాస్యం చేస్తూ,అక్రమ ఫీజుల పేరిట అమాయక గిరిజన తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్న టేకులపల్లి మండల కేంద్రంలోని "మాంటిసోరి స్కూల్"గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి(నంగారా భేరి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి,స్కూల్ యాజమాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నంగారా భేరి జిల్లా అధ్యక్షులు భూక్య లాలు నాయక్, మండల అధ్యక్షులు మూడ్ హుస్సేన్ నాయక్ సంయుక్తంగా మాట్లాడుతూ...కూలీనాలీ చేసుకునే అమాయక ఆదివాసి,గిరిజన ప్రజల విద్యా దాహాన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపార పెట్టుబడిగా మార్చుకున్నాయని మండిపడ్డారు.ముఖ్యంగా మాంటిసోరి స్కూల్



యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,ఎలాంటి రశీదులు లేకుండా పుస్తకాలు,యూని ఫారాలు,డొనేషన్ల పేరిట వేలాది రూపాయలు అక్రమంగా దండుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యాశాఖ అధికారుల ఉదాసీనత వల్లే ఏజెన్సీ పరిధిలో ప్రైవేట్ స్కూళ్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని విమర్శించారు.గిరిజన బిడ్డల రెక్కల కష్టాన్ని దోచుకుంటున్న ఇలాంటి విద్యాసంస్థలపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీతో విచారణ జరిపించాలని,బాధ్యులైన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.అక్రమంగా వసూలు చేసిన ఫీజులను తల్లిదండ్రులకు తిరిగి ఇప్పించాలని,లేనిపక్షంలో గిరిజన,విద్యార్థి సంఘాలను ఏకం చేసి టేకులపల్లి మండల వ్యాప్తంగా విద్యాసంస్థల ముట్టడితో పాటు"ఏజెన్సీ బంద్"కు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.

# ప్రశ్న ప్రగతికి మూలం - నగ్నముని

**హైదరాబాద్ జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిది )**
"ప్రశ్న ప్రగతికి మూలం"అని ప్రముఖ అభ్యుదయ కవి, రచయిత నగ్నముని అన్నారు. ఆదివారం రవీంద్రభారతి లోని పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో నిర్వహించిన "ప్రశ్నించడమే.నేరమా?" పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగ్నముని మాట్లాడుతూ,తాను ఐదవ తరగతిలోనే ప్రశ్నించినందుకు దండన ఎదుర్కొన్నానని, అయితే జీవితాంతం ప్రశ్నించే స్వభావాన్ని వదల్లేదని తెలిపారు. సమాజ అభివృద్ధికి ప్రశ్నించడం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ ప్రశ్నించే అలవాటు పెంపొందించుకో వాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛాలోచన సహసంపాద కులు డి.హనుమంతరావు సభకు అధ్యక్షత వహించారు. చార్వాకుల నుంచి డాక్టర్ నరేంద్ర దబోల్కర్ వరకు ప్రశ్నించే సంప్రదాయం పాలకులను ఎలా నిలదీసిం దో ఆయన వివరించారు. మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి.సాంబశివ రావు మాట్లాడుతూ,ఈ పుస్తకం భారత




రాజ్యాంగంలో ని పౌర విధులపై పేర్కొన్న ఆర్టికల్ 51(ఎ)(హెచ్) స్ఫూర్తితో రూపొందిందని తెలిపారు. ఆత్మీయ అతిథి డాక్టర్ గుత్తా జ్యోత్స్న అభ్యుదయ కవిత ను వినిపిస్తూ,ప్రశ్నించే తత్వం ద్వారానే సామాజిక సంస్క రణలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ మాట్లాడుతూ, రాజారామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు వంటి మహనీయులు తమ కాలంలోని మూఢనమ్మ కాలను ప్రశ్నించడం వల్లే సమాజంలో మార్పు సాధ్య మైందని అన్నారు. ప్రముఖ రచయిత ఇసనాక మురళీధర్ పుస్తకంలోని అధ్యాయాలు,వ్యాసాలు, అంశాలు,రచనా శైలిపై సమగ్రంగా విశ్లేషణ చేసి సభికులకు వివరించారు. కుమారి యాన సంగీత ప్రదర్శన సభికులను ఆకట్టు కుంది.పుస్తక రచయిత తుమ్మా భాస్కర్ మాట్లాడు తూ,తన రచనలకు స్ఫూర్తి నిచ్చిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు.మానవవాది భాసంపట్ల పద్మావతి వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించగా, అతిథులు రచయిత దంపతులను ఘనంగా సన్మానించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,తెలుగు భాషా చైతన్య సమితి,మానవ వికాస వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుస్తకావిష్క రణ సభ విజయవంతంగా జరిగింది.

## గిరిజనుల ఆత్మగౌరవాన్ని అవమాన పరచొద్దు

- **నల్లకుంట చెరువు 19వ డివిజన్ పరిధిలోనిదే**
- **చిట్టిరామవరం తండా గిరిజన రైతుల ఆవేదన**

**కొత్తగూడెం, జూన్ 15 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల రామవరం ఏజెన్సీ ప్రాంత గిరిజనుల ఆత్మగౌరవాన్ని అవమాన పరచవద్దని కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోబ్రియా నాయక్ అన్నారు. నల్లకుంట చెరువు అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకంలో తమ డివిజన్ కార్పొరేటర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, డివిజనల్ ఇంజనీర్లకు ఫిర్యాదు చేశారు. తమ ప్రాంతానికి సంబంధంలేని 16వ డివిజన్ కార్పొరేటర్ పేరును శిలాఫలకంలో



ఉంచడాన్ని తప్పుపట్టారు. ఇది కేవలం గిరిజనులను అవమానపరచడమే అని చెప్పారు. నల్లకుంట, ఎర్రకుంట చెరువులపై చిట్టిరామవరం రైతులకు సర్వహక్కులు ఉన్నాయని



స్పష్టం చేశారు. రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టి ప్రాంతీయ రైతులను భాగస్వాములను చేస్తూ 19వ డివిజన్ గిరిజన కార్పొరేటర్ పేరును శిలాఫలకంలో పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ శక్తి మేర పోరాటం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లచ్చిరాం, బోడ కృష్ణ, కల్లూరి కుమార్, వష్య నాయక్, మూడు రమేష్, పూర్ణ, మనోజ్, శ్రీనివాస్ నాయక్, వేణు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### సభ్యత్వ డ్రైవ్ కోఆర్డినేటర్లకు, బూత్ ఇన్చార్జి లకు ఆహ్వానం

**కొత్తగూడెం, జూన్ 15 (తెలంగాణ వాణి)**



బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల పిలుపుమేరకు కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కోఆర్డినేటర్లు, బూత్ ఇన్చార్జీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ మంత్రి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 18వ తేదీన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, పార్టీ సభ్యత్వ నమోదు కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొంటారనివివరించారు. కావున కొత్తగూడెం నియోజకవర్గ పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ ఏజెంట్లు, మెంబర్షిప్ కోఆర్డినేటర్లు, యువజన నాయకులు, మహిళా నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## సమాజంలో సమరసత భావాలను పెంపొందించాలి.

### సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్.



**జగిత్యాల:, జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సమాజంలోని అన్ని కులాలు వర్గాల మధ్య సమరసత భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. సోమవారం జగిత్యాలలో జిల్లా సమరసతా వేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, వర్గ విభేదాల కారణంగా సమాజం బలహీనపడుతుందని, దీనిని ఆసరాగా చేసుకుని విదేశీ శక్తులు దేశాన్ని అస్థిరపరిచే అవకాశం ఉన్నందున సమాజంలో అన్ని వర్గాల మధ్య సమరసత భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఏ ఒక్క కులం గొప్పది, ఏ ఒక్క కులం తక్కువ కాదని సమాజ అవసరాల కోసం మాత్రమే కుల వ్యవస్థ ఏర్పడిందన్నారు. అయితే కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం కులం పేరుతో మతం పేరుతో వర్గం పేరుతో ప్రాంతం పేరుతో భాష పేరుతో సమాజాన్ని విడదీస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఆకుతోట వెంకట రమణారెడ్డి, విభాగ్ కన్వీనర్ చిట్ల గంగాధర్, జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ, కనికరం లచ్చన్న, వేదిక జిల్లా నాయకులు రవితేజ, భూమారెడ్డి, వంగల భాస్కరాచారి, పురుషోత్తం, రత్నయ్య చారి, లింగారెడ్డి, రవీందర్, రత్నయ్య, బొందుకూరి శ్రీనివాస్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణ రూపురేఖలు మార్చే దిశగా కృషి

మెదక్ పట్టణ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో రూ.2 కోట్ల 70 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి ఫలాలు ప్రతి వార్డుకు, ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం పని చేస్తున్నామని తెలిపారు. అనంతరం 27వ వార్డులో రూ.35 లక్షల వ్యయంతో వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. 11వ వార్డులోని సాయి నగర్ కాలనీ, వెంకట్రావు నగర్ కాలనీ, రషీద్ కాలనీలలో రూ.52 లక్షల వ్యయంతో సీసీ డ్రెయిన్లు, స్లాబులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేశ్ గౌడ్, అధికారులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకునికి తీవ్ర గాయాలు

**ధర్మారం: జులై 15 (తెలంగాణ వాణి విలేకరి )**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో ఘోర ప్రమాదం జరిగింది. నంది మేడారం బైపాస్ రోడ్డులోని ఓ ట్రాన్స్ఫార్మర్ కు సోమవారం మరమ్మత్తులు నిర్వహిస్తున్న మేడారం గ్రామానికి చెందిన కట్ట అశోక్ (34) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తీగలపై విలవిలా కొట్టుకుంటుండగా విద్యుత్ సిబ్బంది, స్థానికులు అతన్ని కిందకు దింపారు. అప్పటికే అశోక్ చర్మం కొంతమేరకు మాడిపోగా అతన్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కరీంనగర్ హాస్పటల్ తరలించేందుకు స్థానికులు ప్రయత్నం చేసినప్పటికీ ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో లేనప్పటికీ ప్రైవేటు అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కరీంనగర్ హాస్పిటల్ తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కొరకు అతన్ని హైదరాబాద్ తరలించారు. కాగా అక్కడి రైతులు ఎంసీ తీసుకున్నారా లేదా ఎంసీ తీసుకుంటే కరెంటు ఎందుకు సరసరఫరా జరిగింది ప్రమాదం ఎందుకు జరిగింది చంపడానికి ప్రయత్నం చేశావా అని స్థానిక లైన్మెన్ ఆనందరావును స్థానిక రైతులు నిలదీశారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# సింగరేణిలో సమ్మె సైరన్ మోగనుందా!

- కార్మికుల సహనానికి హద్దు దాటింది
- సమ్మెకు సిద్ధం కావాలంటున్న ఏఐటీయూసీ

**అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ (తెలంగాణ వాణి)**

సమస్యలు పరిష్కరించకుంటే సింగరేణిని స్తంభింపజేస్తామని, యాజమాన్యం మొండివైఖరి వీడకపోతే సమ్మె తప్పదని ఈనెల 22 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఏఐటియుసి అనుబంధం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదునపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య హెచ్చరించారు. సోమవారం కొత్తగూడెం మీడియాలోని పీవీకే-5 గని గేట్ మీటింగ్లో హెచ్చరించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావించవద్దని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. సింగరేణి సంస్థలో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ వాటి పరిష్కారంపై యాజమాన్యం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. కార్మిక సంక్షేమం, సంస్థ భవిష్యత్ అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కీలక అంశాల కంటే రాజకీయ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సింగరేణి మనుగడకే ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పులు, పెర్క్స్పై ఇన్కమ్ ట్యాక్స్ తొలగింపు, సొంత ఇంటి స్థలాల కేటాయింపు, డిపెండెంట్ ఉద్యోగాల వంటి అంశాలపై అనేకసార్లు చర్చలు జరిగినప్పటికీ ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు నియామక ఉత్తర్వులు జారీ కావడం ఏఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. పోరాటం ద్వారానే ఫలితాలు సాధ్యమవుతాయని, కార్మికులు ఐక్యంగా ఉంటే మరిన్ని సమస్యలకు పరిష్కారం సాధించగలమని



విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్త కోల్ బ్లాకుల కేటాయింపు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, సంస్థ విస్తరణ, భవిష్యత్ తరాలకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఒకవైపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని ఒత్తిడి చేస్తూ, మరోవైపు సంస్థ భవిష్యత్కు అవసరమైన విస్తరణ చర్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. యూనియన్తో జరిగిన అధికారిక సమావేశాల్లో అంగీకరించిన అనేక డిమాండ్లు ఇప్పటికీ అమలు కాకపోవడం వెనుక రాజకీయ జోక్యమే కారణమని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం కొనసాగిస్తే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు. సింగరేణిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం ఇక మౌనంగా ఉండబోదని, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటానికి అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, కార్మికులు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్లు కత్తెర్ల రాములు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, హుమాయూన్, పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, మధుకృష్ణ,కమల్, సీనియర్ నాయకులు మండల రాజేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సందీప్,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సాయి పవన్, సేఫ్టీ కమిటీ మెంబర్ రాంచందర్, నారాయణ, లాల్ సింగ్,కుమార్ రావు, సంజీవ్,మోహన్,సురేందర్ రెడ్డి ,కనకయ్య, మహేష్, ముబారక్, గణేష్, సునీల్,నరేష్,విక్రమ్, సహదేవ్, సుదీర్, బాబురావు,మదనయ్య, కోటేశ్వరరావు,సుధాకర్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల గ్రాండ్ సక్సెస్.. పరీక్షలో 83.3 శాతం మహిళలు ఉత్తీర్ణత

నిరక్షరాస్యత నిర్మూలన, మహిళా సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. మహిళా స్వయం సహాయక సంఘాల నిరక్షరాస్య సభ్యులకు అక్షరాస్యతను అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఫలితాలను అందించింది. తాజాగా నిర్వహించిన పరీక్షల్లో హాజరైన మహిళల్లో 83.3 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది మహిళలకు అక్షరాస్యత బోధన అందించగా, వారిలో 6 లక్షల 12 వేల మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు రాసిన వారిలో 5 లక్షల 10 వేల మందికి పైగా మహిళలు ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయంతో లక్షలాది మంది మహిళలు ఇకపై పదో తరగతి పరీక్షలు రాసేందుకు అర్హత పొందారు. దీంతో వారి విద్యాభ్యాసానికి కొత్త మార్గాలు



తెరుచుకున్నాయి.

ఈ సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పందిస్తూ, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం విజయం మాత్రమే కాదని, రాష్ట్ర మహిళల సంకల్పం, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అక్షరాస్యత సాధించడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని మంత్రి తెలిపారు. చదువు లేక ఎన్నో అవకాశాలను కోల్పోయిన మహిళలకు 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం కొత్త జీవితాన్ని అందించిందని పేర్కొన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మహిళలు అక్కడితో చదువును ఆపకుండా పదో తరగతి, ఇంటర్మీడియట్ తదితర ఉన్నత విద్యను కొనసాగించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ఉత్తీర్ణులైన మహిళలను తదుపరి విద్యా కార్యక్రమాల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఒక్క మహిళ కూడా నిరక్షరాస్యురాలిగా మిగలకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ నెం. 6 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలి

పినపాక : గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ నెం. 6 లేదా జీఓ నెం. 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా, ఈరోజు పినపాక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీవోలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,732 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 54,200 మంది ఆన్లైన్లో నమోదైన కార్మికులతో పాటు, మరో 6,000 మంది నమోదు కాని కార్మికులు కూడా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో అమలులో ఉన్న 73 షెడ్యూల్ జీఓలను రద్దు చేసి, మూడు జోన్లుగా విభజిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త వేతనాలను ప్రకటించారని చెప్పారు. ఈ వేతనాల పెంపుదలకు సంబంధించి జీఓ నెం. 6 విడుదల చేసి గెజిట్లో ప్రచురించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తెస్తున్న వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికులను కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి, జీఓ నెం. 6 ప్రకారం పెంచిన వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎంపీడీవో, ఎంపీవోలు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం లక్ష్మయ్య, పి. సారయ్య, నామా వెంకన్న, మేకల మౌనిక, వల్లెపు సంపత్, ఊడుగుల వెంకటేష్, కొరం సమ్మయ్య, సాధనపల్లి రమేష్, తోకల నరసయ్య, గుంటక రామారావు, కొమరం వెంకటనారాయణ, పూనెం మధు, బుడుగుల శ్రీను, పి. నాగరాజు, రామకృష్ణ, నవాతు రాము, దుర్గం పీరయ్య పాల్గొన్నారు.

# ఈ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు..

దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లోనూ అద్భుతమైన డిమాండ్ ఉన్న 8 రకాల మేలురకం వరి సాగుపై రైతులకు పెద్ద ఎత్తున విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. ఇవాళ ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో వ్యవసాయ నిపుణులు కీలక సూచన చేశారు. మంత్రులు డి.శ్రీధర్ బాబు, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులు హాజరైన ఈ సమావేశాంలో రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగుపై కేబినెట్ సబ్ కమిటి చాలా లోతుగా సమీక్ష చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు పాల్గొని పలు కీలక ప్రతిపాదనలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.



**8 రకాల వంగడాలు ఇవే:**

రైతులకు లాభాదాయకం, ఎగుమతులకు అనుకూలమైన దీూ 5204, తెలంగాణ సోనా (=చీ= 15048), ఖచీవీ-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ, ఔ+ూ 962, ఔ+ూ 44, జీ+ూ 1798 ఈ 8 రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కేబినెట్ సబ్ కమిటీకి స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక 8 రకాల వంగడాలను సాగు చేయడం వల్ల రైతులకు మార్కెట్లో తిరుగులేని డిమాండ్ లభిస్తుందని వివరించారు. మార్కెట్లో ఈ బియ్యానికి ఉన్న విపరీతమైన క్రేజ్ దృష్ట్యా, ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ నుంచి విదేశాలకు ఎగుమతి చేయడానికి ఇవి అత్యంత అనుకూలమైనవని, ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని పేర్కొన్నారు. దీనివల్ల ఇది రైతులకు అత్యంత లాభదాయకమైన పంటగా మారనుందని ఈ మేలు రకం పంటలను సాగు చేయడానికి మార్కెట్లో విత్తనాల కొరత లేదని, కాబట్టి సాగును విస్తృతం చేయడం సులువని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

**రైతుల ఆదాయానికి ఇదొక్కటే మార్గం:**

రైతుల ఆదాయం గణనీయంగా పెరగాలన్నా, అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల (రిస్క్) నుండి రైతులకు పూర్తి రక్షణ లభించాలన్నా ఈ 8 రకాల వంగడాల సాగు ఒక్కటే మార్గం అని నిపుణులు కేబినెట్ సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ఈ వంగడాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్లు సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని కేబినెట్ సబ్ కమిటికి అధికారులు నివేదించారు. భవిష్యత్తులో రైతులకు నష్టాలు రాకుండా ఉండేందుకు పూర్తిగా మార్కెట్ డిమాండ్ ఆధారిత పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులు మంత్రులకు వివరించారు. రాష్ట్రంలో సాగు చేస్తున్న అన్ని రకాల సన్న బియ్యానికి మార్కెట్లో ఆదరణ లభించడం లేదని సివిల్ సప్లై అధికారులు ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు. కొన్ని రకాల వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు బియ్యం ఎక్కువగా విరిగిపోతుండటం (బ్రోకెన్ రైస్), అలాగే వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా అవి లేకపోవడంతో మిల్లర్లు, వ్యాపారులు వాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడటం లేదని తెలిపారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com